
www.vishalabharati.com
epaper.vishalabharati.com

సోమవారం,
19 జూన్ 2023, హైదరాబాద్
సంపుటి: 1, సంచిక: 239

# విశాల భారతి

తెలుగు దినపత్రిక




# కలవరపెడుతున్న గుర్తులు

## ఆ నియోజకవర్గాలలో అభ్యర్థుల తలరాతలు మార్చనున్న రెండు పార్టీలు

**హైదరాబాద్-విశాల భారతి:** ఎన్నికలు సమీపిస్తున్న ఈ సమయంలో అభ్యర్థులు గెలుపోటములపై దృష్టి సారించడం కామన్. ప్రత్యర్థుల బలహీనతలను ఆలంబనగా చేసుకునేందుకు వ్యూహ ప్రతి వ్యూహాల్లో తల మునకలవడమూ సహజమే. కానీ కొన్ని శాసన సభ నియోజకవర్గాల అభ్యర్థుల మదిని తొలుస్తోందో విషయం. తాము పెంచి పోషించిన గుర్తులు తమ పతనాన్ని శాసిస్తాయన్న భయం వారిని వెంటాడుతోంది. గత ఎన్నికల్లో తమ తలరాతలను మార్చిన ఆ గుర్తులు ఇప్పుడు కదనరంగంలో దూకేందుకు సిద్ధం కావడమే వారిని కలవరపెడుతోంది. అయితే పబ్లిక్ బాగా ఫిక్సయిపోయిన ఆ గుర్తులపై తాము పోటీ చేస్తే ఎలా ఉ ంటుందని కూడా ఆలోచిస్తున్నారు ఆశావాహులు. దీంతో తెలంగాణాలోని కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆ రెండు గుర్తులు క్రేజీ సంపాదించుకున్నాయనే చెప్పాలి.

రాష్ట్రంలోని గతగ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల సింబల్ విస్తృతంగా ప్రచారం కావడమే ఇందుకు కారణమని చెప్పాలి. తెలంగాణ ఆవిర్భావం తరువాత రెండు సార్లు జరిగిన ఎన్నికల్లో కూడా ఆ రెండు పార్టీల గుర్తులు కొంతమంది అభ్యర్థులకు బాసటనిచ్చాయి. మరి కొంతమందిని రెండో స్థానంలో నిలబెట్టాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సత్తా చాటిన పార్టీలు కావడంతో ఈ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల సింబల్స్ కు కొంత డిమాండ్ పెరిగే అవకాశమే కనిపిస్తోంది. దీంతో ఆయా పార్టీల నాయకులను మచ్చిక చేసుకునే పనిలో ఆశావాహులు నిమగ్నం కాగా%ా% గత ఎన్నికల్లో వాటితో బరిలో నిలిచిన అభ్యర్థులు సింబల్స్ ను తెరమరుగు చేయడం ఎలా అన్న ఆలోచనలో పడిపోయారన్న చర్చ సాగుతోంది.



### బీఎస్పీ ఇలా...


2014 ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గజం ధ్వజమెత్తింది. నిర్మల్ లో ఇంద్రకరణ్ రెడ్డి, సిర్పూర్ లో కోనేరు కోనప్పలు బీఎస్పీ అభ్యర్థులుగా నిలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఆ తరువాత వీరిద్దరూ కూడా నీలం జెండా వదిలేసి గులాభి కండువా కప్పుకున్నారు. దీంతో తొలిసారి బీఎస్పీకి రాష్ట్ర అసెంబ్లీలో ప్రాతినిథ్యం లభించినప్పటికీ గెలిచిన ఇద్దరు కూడా గులాభి జెండా పంచన చేరడంతో బీఎస్పీ ఉనికిని కోల్పోయినట్టయింది. అప్పుడు ఇంద్రకరణ్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్ లో కూడా బెర్త్ కనఫం చేసుకున్న ఆయన 2018 ఎన్నికల్లో మాత్రం అధికార పార్టీ అభ్యర్థిగానే బరిలో నిలిచి గెలిచారు. గత ఎన్నికల్లో మాత్రం బీఎస్పీ ప్రాభవాన్ని చాటుకోలేకపోయింది అయితే ఈ సారి ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీని బలోపేతం చేసే దిశగా పావులు కదుపుతున్నారు. అడిషనల్ డీజీపీ హోదాలో ఉన్న ఆయన తన బాధ్యతలకు రాజీనామా చేసి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. గురుకులాల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించినప్పుడు ఆర్ఎస్పీ ఏర్పాటు చేసిన స్వైరోస్ చాలా బలమైన ఆర్గనైజేషన్ గా ఎదగగా, గురుకుల పాఠశాలల్లో తీసుకున్న సంస్కరణలు, కఠిన నిర్ణయాలతో సత్ఫలితాలు సాధించారు. ఈ కారణంగా పేరెంట్స్ తో పాటు స్టూడెంట్స్ లో కూడా ఆయన చెరగని ముద్ర వేసుకున్నారన్నది వాస్తవం. అప్పుడు తయారు చేసుకున్న ఇమేజ్ కూడా బీఎస్పీకి లాభించే అవకాశం ఉ ందని అంచనా వేస్తున్నారు.

### వారికి బెరుకు.. వీరికి చెరుకు..

అయితే గత ఎన్నికల్లో ఈ రెండు పార్టీల తరుపున పోటీ చేసిన అభ్యర్థులు ఈ సారి ఇతర పార్టీల్లో చేరడంతో తాము పెంచిపోషించిన గుర్తులు తమను ఇరుకున మిగతా 2లో

### సింహం గుర్తు ఇలా...

గత అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తన ఉనికిని చాటుకుంది. 2014 ఎన్నికల్లో కూడా సింహం గుర్తుపై ఒక స్థానంలో నిలబడగా 1100 ఓట్లతో సింహం గుర్తు అభ్యర్థి ఓడిపోయారు. 2018 ఎన్నికల్లో 11 స్థానాల్లో నామినేషన్లు వేయగా ఐదు చోట్ల అభ్యర్థులు బలమైన పోటీ ఇచ్చినా ఒక్కరు మాత్రమే అసెంబ్లీలోకి అడుగుపెట్టగా మరో చోట రెండో స్థానంలో ఏఐఎఫ్ బి అభ్యర్థి నిలిచారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రామగుండం, కరీంనగర్, కొల్లాపూర్, ఐజాతో పాటు పలు చోట్ల సింహం గుర్తుపై అభ్యర్థులు గెలిచారు. ప్రధానంగా కొల్లాపూర్, ఐజాల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడంతో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ నుండి పోటీ చేయాలని ఉ వ్విళ్లూరుతున్న వారూ లేకపోలేదు. కరీంనగర్ లో కూడా 10మందిలో ముగ్గురు కార్పోరేటర్లు గెలవగా నలుగురు రెండో స్థానంలో నిలిచారు. మొత్తంగా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 12 వేల ఓట్లు సాధించగా, రామగుండంలో 40 మంది బరిలో నిలిస్తే 9 మంది గెలచారు. వీరిలో ఐదుగురు అభ్యర్థులు వంద లోపు ఓట్ల తేడాతో ఓటమి చవి చూశారు. నకిరేకల్ 14 స్థానాల్లో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు పోటీ చేయగా ఆరుగురు గెలిచి సత్తా చాటుకోగా, వరంగల్ లో ఒక కార్పోరేటర్ గెలిచారు. ఇవే కాకుండా జడ్పీటీసీ, మండల పరిషత్ స్థానాల్లో కూడా సింహం సింగిల్ గా బరిలో నిలిచింది.



# కడియం సడన్‌గా ఎందుకిలా..?

## స్టేషన్ ఘన్‌పూర్‌లో కలకలం

- కడియం శ్రీహరి వ్యాఖ్యలతో రాజుకున్న వేడి
- బీఆర్ఎస్ రాజకీయాల్లో ఇదే హాట్ టాపిక్
- సడెన్ గా రూటు మార్చిన కడియం
- ప్రజలు ఆశీర్వాదం తనపై ఉండాలని వ్యాఖ్యలు
- తెరవెనుక గులాబీ బాస్ వ్యహామేనంటూ ప్రచారం

**హైదరాబాద్ స్టేట్ బ్యూరో :** బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి కడియం శ్రీహరి ఇప్పుడు బీఆర్ఎస్ రాజకీయాల్లో హాట్ టాపిక్. ఆయన ఇటీవల వరుసగా చేస్తున్న కీలక వ్యాఖ్యలు గులాబీ పార్టీలో ప్రకంపనలు రేపుతున్నది. ఆదివారం రాత్రి మీడియాతో తన నివాసంలో మాట్లాడిన ఆయన.. స్టేషన్ ఘన్‌పూర్‌లో అవినీతి పెరిగిందని తేనెతుట్టెను కదిపాడు. సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు కేటీఆర్ సీటు పక్కా అని భరోసా ఇచ్చినప్పటి నుంచి కడియం తీరులో మార్పులు కనిపిస్తున్నాయి. ఇప్పుడు అవినీతి అంటూ కొత్త రాగం తీసుకోవడంతో గులాబీ పార్టీలో సీట్ల రచ్చ మొదలైందనడానికి సూచిక. పార్టీలు మారక ముందు ఇద్దరు వేర్వేరు పార్టీల్లో ఉంటే.. ఇప్పుడు ఒకే ఒరలో చేరారు. ఒకరు ఎమ్మెల్యేగా, మరోకరు ఎమ్మెల్సీగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. కానీ ఈసారి ఎలాగైన ఎమ్మెల్యేగా మళ్లీ ప్రజల్లో నిలవాలని కడియం పట్టుదలగా ఉన్నారు. కానీ కేటీఆర్ తీరుతో ఆయన ఒక్కసారిగా యూ టర్న్ తీసుకుంటున్నట్లు అనిపిస్తుంది.

### నిఖార్సైన నాయకుడిని తానే

నిఖార్సైన, నిజాయితీ, మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకున్నానని తనను కొత్తగా పరిచయం చేసుకుం టున్నారు కడియం. గతంలో మంత్రిగా ఉన్నప్పుడే ధర్మసాగర్, జాఫర్ఘడ్, స్టేషన్ ఘనపూర్‌లో తండాలకు రోడ్లు వేసుకున్నామని, రాజయ్య వచ్చినాక అభివృద్ధే జరగలేదని పరోక్షంగా ఎత్తిచూపేందుకు ప్రయత్నించారు. ఇప్పటికీ అనేక తండాలలో రోడ్లు లేకపోతే, 11 కోట్లతో రోడ్లకు మంజూరు చేయించినట్లు చెప్పుకొచ్చారు. రాబోయే మిగతా 2లో



# ఉంటావా.. అమెరికా పోతావా..?

## మీసాలంటే నాలా పెంచాలి

- నువ్వు ఆడ, మగ తెలియదు. పేడుమూతి బోడిలింగానివి
- చదువురాని దయాకర్ రావును మంత్రిని చేసి మేధావి అయిన కడియం శ్రీహరిని పక్కకు పెట్టారు
- 5 నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు
- మంత్రి కేటీఆర్ పై కొండా మురళి ఫైర్

**వరంగల్ - విశాలభారతి :** కేటీఆర్ ఖబడ్దార్.. ఉంటావా ..అమెరికా పోతావా నా పేరు కూడా పలకడానికి భయపడిన నువ్వు కొండా దంపతుల గురించి మాట్లాడుతావా అంటూ కొండా మురళీ ఘాటుగా స్పందించించారు. వరంగల్ పర్యటనలో భాగంగా కేటీఆర్ కొండా దంపతులపై పరోక్షంగా విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయన వరంగల్ తూర్పులో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కొండా మాట్లా డారు. ' నా పేరు కూడా మిగతా 2లో

# రాజస్థాన్‌లో బిపర్జోయ్ బీభత్సం

- భారీ వర్షాల కారణంగా తెగిన సురవ ఆనకట్ట
- కొనసాగుతున్న సహాయక చర్యలు



**విశాలభారతి స్టేట్ బ్యూరో :** బిపోర్‌జాయ్ తుఫాను రాజస్థాన్‌లో బీభత్సం సృష్టిస్తోంది. గత 36 గంటలుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో వరద పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని జలోర్, బార్మర్, మిగతా 2లో

## ఉపా కేసు ఎత్తివేతతో నైతిక బాధ్యత పెరిగింది 2లో

# కేసీఆర్ చర్చకు సిద్ధమా..



- రాష్టానికి కేంద్రం ఇచ్చిన నిధులు లెక్కతో సహా వివరించాలి
- తెలంగాణ అభివృద్ధికి చేసిన అప్పు, ఖర్చులపై శ్వేత పత్రం రిలీజ్ చేయాలి
- సీఎం కేసీఆర్‌కు బండి సంజయ్ బహిరంగ సవాల్
- ధరణితో కేసీఆర్ కుటుంబానికే లాభం
- ఎన్నికల్లో 45 సీట్లు వస్తాయని రేవంత్ రెడ్డి చెప్పడం ఓ జోక్

2లో

# బహుజనలంతా ఏకమై రాజ్యాధికారం సాధించాలి

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు



**కొందుర్గు, విశాల భారతి:** బహుజనులందరూ రాజకీయంగా ఏకమై రాజ్యాధికారం సాదిస్తేనే డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను నెరవేరుతాయని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడ మండల తూంపల్లిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి వల్లే దేశానికి గొప్ప రాజ్యాంగం మిగతా 2లో

# కలవరపెడుతున్న గుర్తులు

మొదటి పేజీ తరువాయి

పెద్దాయా అన్న వేదన అభ్యర్థులను వెంటాడుతోంది. తమ సెగ్మెంట్లలో బలమైన పునాది వేసిన రెండు పార్టీ గుర్తులపై పోటీ చేసేందుకు వేరే అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారా అన్న భయం కూడా కొంతమందిలో కనిపిస్తోంది. ఇప్పుడు వేరే పార్టీల నుండి పోటీ చేయాలని కలలు కంటున్న రెండు పార్టీల పూర్వ అభ్యర్థులు ఇప్పుడు తామున్న పార్టీల్ బెర్త్ కనఫం చేసుకోవడంతో పాటు ఆ పార్టీ గుర్తుపై ఎవరూ నిలబడకుండా ఉండాలని ఆశిస్తున్నారు. లేనట్టయితే తమపై తామ వల్ల వేళ్లానుకున్న గుర్తులపై పోటీ చేసే ప్రత్యర్థులు తమకు తీరని నష్టాన్ని కల్గిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. వీరి పరిస్థితి ఇలా ఉంటే ఆశావాహులు ఇప్పటికే తమ టికెట్ ఖాయం చేసుకునే ప్రయత్నాల్లో మునిగిపోయినట్టు తెలుస్తోంది. తీవ్రమైన ప్రభావం చూపనున్న ఏనుగు, సింహం గుర్తులపై పోటీ చేస్తే తాము ఖచ్చితంగా గెలుస్తామన్న ధీమాతో ఆశావాహులు ఉన్నట్టు సమాచారం. దీంతో తామా ఆ పార్టీల బీఫారాలు తెచ్చుకుంటే బెటర్ అని ఆలోచిస్తున్నారు. రెండు రోజుల క్రితం బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్పీ సిర్పూర్ లో పర్యటించినప్పుడు తాను ఇక్కడి నుండే పోటీ చేస్తానని ప్రకటించారు. 2014 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బీఎస్పీ నుండి ఇక్కడి నుండి గెలిచిన విషయాన్ని దృష్టిలో పెట్టుకునే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ ప్రకటన చేసినట్టుగా స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో గత ఎన్నికల గణాంకాలను గమనించి ఇతర నియోజకవర్గాల్లో కూడా పోటీ చేసే అభ్యర్థులు ఆసక్తి చూపే అవకాశాలు లేకపోలేదు. మరో వైపున ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ స్టేట్ చీఫ్ బండ సురేందర్ రెడ్డితో కూడా ఇతర పార్టీల నాయకులు ఇప్పటికే టచ్ లో ఉంటున్నారని సమాచారం. తమకు వచ్చే ఎన్నికల్లో బీఫారం ఇవ్వాలని ఆయన్ని అభ్యర్థిస్తున్నట్టుగా తెలుస్తోంది. మరో వైపు గతంలో సింహం గుర్తుపై పోటీ చేసిన వారు కూడా సింబల్ చేజారి పోకుండా ఉండేందుకు సురేందర్ రెడ్డిని తమకు అనుకూలంగా మల్చుకునే ప్రయత్నాలు కూడా చేస్తున్నట్టుగా ప్రచారంలో ఉంది. అయితే పార్టీ నాయకత్వం మాత్రం ఆసక్తి కలిగిన బలమైన నాయకులకు అవకాశం ఇస్తేనే బావుంటుందని నిర్ణయించడం గమనార్హం. ఏదీ ఏమైనా ఆపత్కాలంలో ఆదుకున్న పార్టీలే తమను పుట్టి ముంచుతాయా అన్న భయం పాత అభ్యర్థుల్లో నెలకొంటే%ా% ఆ బలాన్ని అంది పుచ్చుకుని తమ భవిష్యత్తును పరీక్షించుకుందామని కొత్త వారు ఆలోచిస్తుండడం విశేషం.

# ఉంటావా.. అమెరికా పోతావా..?

మొదటి పేజీ తరువాయి

పలకడానికి భయపడ్డ నువ్వు కొండా దంపతుల గురించి మాట్లాడుతావా.. మీసాలు ఉంటే నాలా మెలేయ్యాలి. నువ్వు ఆడ, మగ తెలియదు. 'పేడుమూతి బోడిలింగానివి' అంటూ ఘాటుగా విమర్శించారు. కొండా దంపతులు బీదల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తారని, చావుకైనా వెనుకాడరన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా సురేఖ గెలుపు ఖాయమని. అందుకే బీఆర్ఎస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని స్పష్టం చేశారు. కేసీఆర్ మాటలు నమ్మొద్దని, ఛత్తీస్ ఘఢ్, కర్ణాటక లెక్కన తెలంగాణలో కూడా ఐదు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు.

**పారిపోయేటోళ్లం కాదు..**

కొండా దంపతులు పారిపోయే వారు కాదని, మీ అయ్యే వరంగల్‌లో బస్వరాజ్ సారయ్యను ఓడించాలంటే మీరైతేనే ఓడించగలరని మమ్మల్ని పోటీకి దించారని గుర్తు చేశారు. కొండా మురళి గూండా అని ఈ రోజు అంటాన్నవ్ , ఆ రోజు ఎమ్మెల్సీ పదవి ఇస్తే ఏకగ్రీవంగా ఎన్నికైనప్పుడు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నప్పుడు పేదల పక్షాన ఎదురు నిలబడి పోరాటం చేసినందుకు గూండాగా పేరు పెట్టారన్నారు. మమ్మల్ని నువ్వు పిలిచినవా.. మేము నీ దగ్గరికి వచ్చామా.. అప్పుడు గుర్తుకు రాలేదా గూండా అని నిలదీశారు. నాకు ఆత్మ అభిమానం ఎక్కువ కాబట్టే తరాజు జోకేటోడు (ఎర్రబెల్లి దయాకర్ రావు) పార్టీలోకి వస్తే తాము బయటికి వచ్చామని తెలిపారు. చదువురాని దయాకర్ రావును మంత్రిని చేసి మేధావి అయిన కడియం శ్రీహరిని పక్కకు పెట్టారని కొండా మురళి దుయ్యబట్టారు. ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ నమ్మకద్రోహి అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎవరైతే అక్రమాలు చేశారో వారిని అణా పైసతో కక్కించి బీదలకు పంచిపెట్టే బాధ్యత తనదని చెప్పారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ల అధ్యక్షులు, కొండా అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# లాయర్ల ది సమాజంలో కీలక పాత్ర..

## ప్రజాస్వామ్య పరిక్షణలో ముందుడాలి

**తెలుగదేశం పార్టీ ఎగరాలి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలి**

**టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



**విశాలభారతి స్టేట్ బ్యూరో :** లాయర్లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తూ.. రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. అధికారంలో ఏ పార్టీ ఉన్న పోలీసు వ్యవస్థ..వారికి అనుకూలంగా మారుతుంది, ప్రతిపక్ష నాయకులు నిరసన, ధర్నా.. రాస్తారోకో.. లాంటి ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తే..ఈ లాంటి కార్యక్రమాలను చేస్తే పోలీస్ స్టేషన్లో వేసి బయభ్రాంతులకు గురిచేస్తారు అలాంటి వాటి పై నిఘా ఉంచి బయటకు తీసుకురావాలన్నారు. అలాగే భూ వివాదం లాంటి.. అనేక రకాల కేసుల పరిష్కారం కోసం నిరంతరం లాయర్లు ప్రజల సమస్యల పరిష్కారం సులువుగా అయెందుకు మి కృషి ఉండాలన్నారు. తెలుగుదేశం పార్టీ వెనక మీరు ఉంటే మి వెంట పార్టీ ఉంటుందని బరోసా ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో జరిగిన తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అనుబంధ విభాగమైన రాష్ట్ర లీగల్ –సెల్ విభాగం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణాస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. లీగల్– సెల్ అధ్యక్షుడు గా రాఘవేంద్ర ప్రతాప్.. ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విచ్చేశారు. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే, ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, ప్రధాన కార్యదర్శులు జక్కిని ఐలయ్య, బండారీ వెంకటేశ్వర్లు,రాష్ట్ర నాయకులు నీల పద్మావతీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షుని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు జక్కిని ఐలయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా.. పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ..పార్టీ విజయం కోసం లాయర్ల పాత్ర ఎంతో కీలకం,ఎన్నికల సమయంలో చిన్న చిన్న సంఘటనలపై కేసులు నమోదు చేస్తారు వాటి పై అప్రమత్తంగా ఉండాలని నాయకులను చాకచక్యంగా విడిపించి తీసుకు రావాలని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న,119 నియోజకవర్గాల్లో పూర్తి స్థాయిలో కమిటీలు వేసి పార్టీకి కార్యకర్తలకు అండగా ఉండాలన్నారు. నూతనంగా లాయర్ వృత్తిలోకి వచ్చే యువతకు పార్టీ అనేక అవకాశాలు ఇస్తుంది.. న్యాయ వృత్తి లో మేధస్సును ఎంత పెంపొందించుకుంటే అంత మంచిదని ఈ వృత్తిని ఎంత నేర్చుకున్న తక్కువే అవుతుంది అన్నారు.నాడు అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి కోసం ఈ పార్టీని నిర్మాణం చేసి..9 నెలల్లో పార్టీని అధికారంలోకి తెచ్చిన మహానేత ఎన్టీఆర్ అన్నారు..ప్రతి పేదవాడు కడుపు నిండా భోజనం చేయాలనే సంకల్పంతో...2 రూపాయలకు కిలో బియ్యం ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ కు..తెలుగు దేశం పార్టీ కి దక్కుతుందని గుర్తుచేశారు.చంద్రబాబు నాయుడు నవనిర్మాణ సమాజ అభివృద్ధి కోసం,నిరంతరం పోరాడే గోప్ప విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. యువత, కార్మికులు, ఉద్యోగులు.. టెక్నాజీ లో ఎలా ముందుకు వెళ్లాలో.. సలహాలు ఇచ్చే విజన్ ఉన్న నేత అన్నారు. అందరు కలిసి సమిష్టి గా ఉండి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేయాలని ఉద్బోధించారు.కార్యక్రమంలో పాల్గొన్న పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన లీగల్ సెల్ రాష్ట్ర కమిటి కి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే.. పార్టీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన మాట్లాడుతూ.. లాయర్లు మా వెనక ఉంటే ..ఎలాంటి సంఘటన అయిన ఎదుర్కొని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తాం అన్నారు.రెండు డిప్లమాలు చదివి న్యాయ వృత్తి ని చేపట్టామన్నారు.ప్రజాస్వామ్య పరరక్షణకు లాయర్ల ది కీలక పాత్ర అన్నారు. ప్రజా స్వామ్య రాజ్యాంగ పరిరక్షణకు లాయర్లు ముందు వరసలో ఉండాలని ఆమె సూచించారు.ఈ సందర్భంలో రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు రాఘవేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ..నాపై నమ్మకం ఉంచిన ఈ పదవిని కట్టబెట్టిన లీగల్ సెల్ కు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు

రాష్ట్ర నాయకులు లీల పద్మవతి మాట్లాడుతూ... ప్రతి వారం, ప్రతి నెల..లీగల్ అవేర్ నెస్ కార్యక్రమాలు నిర్వహించి. పార్టీ కి లీగల్ సెల్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.

# రాజస్థాన్‌లో బిపర్జోయ్ బీభత్సం

మొదటి పేజీ తరువాయి

సిరోహి, బన్స్వారా, ఉదయ్ పూర్, రాజ్ సమంద్, పాలి, అజ్మీర్, కోటా సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. జలోర్ జిల్లాలోని సంచోర్ వద్ద సురవ ఆనకట్ట తెగిపోవడంతో పలు ప్రాంతాలు నీట మునిగాయి. దీని ప్రభావంతో నర్మదా లిఫ్ట్ కెనాల్ నీటిమట్టం పెరుగుతోంది. ఇది సంచోర్ నగరానికి గణనీయమైన ముప్పును కలిగిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే అక్కడి అధికారులు స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి, నగరంలోని ముంపు ప్రాంతం నుంచి ప్రజలను ఖాళీ చేయించడానికి తక్షణ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆనకట్టకు సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సంచోర్ లో దాదాపు 50,000 జనాభా నివాసముంటున్నారు. జలోర్ తో పాటు సిరోహి, బార్మర్ లలో కూడా వరద ముప్పు పెరుగుతోంది. ఇక్కడ చాలా ప్రాంతాల్లో 4-5 అడుగుల వరకు నీటిమట్టం పెరగడంతో ఎన్డీఆర్ఎఫ్-ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. 2021లో సంభవించిన టౌ-టె తుఫాను కంటే బిపర్జోయ్ తుఫాను అత్యంత ప్రమాదకరమైనదని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు. రాజస్థాన్ పశ్చిమ ప్రాంతాల్లోనే కాకుండా రాష్ట్ర రాజధాని జైపూర్ లో ఆదివారం ఉదయం నుంచి వర్షాలు కురుస్తున్నాయి. దౌసా, అల్వార్ జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.

# బహుజనలంతా ఏకమై రాజ్యాధికారం సాధించాలి

మొదటి పేజీ తరువాయి

సమకూరిందని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన మానవ హక్కులు,స్వేచ్ఛ,సమానత్వం కల్పించారన్నారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. ఈ దేశంలోని కార్మికులు, మహి ళలకు హక్కులు ప్రసాదించిన వ్యక్తి అని కొనియాడారు. తరతరాలుగా అణిచి వేయబడ్డ వర్గాలకు ఓటు హక్కు కల్పించా రని గుర్తు చేశారు.వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కును నోట్లకు,మధ్యానికి అమ్ముకోకుండా ఆత్మగౌరవంతో ఓటు వేయాలన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమన్న ఆయన కుల,మతాలకు అతీతంగా మనుషులందరిని సమానంగా గౌరవించకపోతే విగ్రహం పెట్టి అర్థం లేదన్నారు. అంబేద్కర్ ను విగ్రహాలకు పరిమితం చేయొద్ద న్నారు. బహుజనులు రాజకీయంగా ఏకమైతేనే రాజ్యాధికారం సాధిస్తామన్నారు. అంతకు ముందు మార్గ మాధ్యలో కొందుర్గులో డా.బి.ఆర్. విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు.

# ఉపా కేసు ఎత్తివేతతో నైతిక బాధ్యత పెరిగింది

## ప్రొఫెసర్ జి హరగోపాల్

**విశాలభారతి స్టేట్ బ్యూరో :** పౌరహక్కుల సంఘం నాయకులు, ప్రొఫెసర్ జి హరగోపాల్‌పై ఉపా కేసును ఎత్తివేస్తున్నట్టుగా తెలంగాణ పోలీసులు ప్రకటించిన సంగతి తెలిసిందే. తనపై ఉపా కేసు ఎత్తివేయడంపై తాజాగా హరగోపాల్ స్పందించారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. తనపై ఉపా కేసు ఎత్తివేతతో నైతిక బాధ్యత పెరిగిందన్నారు. మిగిలిన వారిపై కూడా ఉపా కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వారి హక్కుల కోసం పోరాడుతామని చెప్పారు. భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాలలో ఉపా చట్టం ఉండకూడదని హరగోపాల్ అన్నారు. తెలంగాణలో 400 మందిపై ఉపా కేసులు ఉన్నాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇన్ని కేసులు లేవని చెప్పారు.

# కడియం సడన్‌గా ఎందుకిలా..?

మొదటి పేజీ తరువాయి

రోజుల్లో నియోజవర్గంలోని ప్రతి తండాను అభివృద్ధి చేసే బాధ్యత తనదే అంటూ ఎడాపెడా హామీలు ఇస్తున్నారు. ప్రజలు ఆశీర్వాదం తనపై ఉండాలని ప్రజలకు పరొక్షంగా కోరుతున్నారు. వచ్చే ఎన్నికల్లో కడియం అధికార పార్టీ తరపున పోటీలో ఉంటారని ఆయన అనుచర వర్గం చెప్పుకుంటున్నారు.

**రాజయ్యపైనేనా ఆరోపణలు**

స్టేషన్ ఘనపూర్‌లో బంజారా భవన్‌తో పాటు, సేవలాల్ భవన్ కూడా నిర్మిస్తామని రాజయ్య ఇయ్యాల్సిన హామీలు కడియం ఇవ్వడం గులాబీ పార్టీలో విభేదాలను స్పష్టంగా చూపుతోంది. స్టేషన్ ఘనపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు కడియం. ఆయన వ్యాఖ్యలను బట్టి చూస్తే.. ఇప్పటివరకు రాజయ్య జమానాలో అభివృద్ధే జరగలేదని ఎత్తి చూపుతున్నట్లు కనిపిస్తుంది. ఆశీర్వదించి అవకాశం ఇచ్చినప్పుడు ప్రజల అభివృద్ధికి కృషి చేయాలి.. కానీ డబ్బులు దండుకోకూడదంటూ రాజయ్యపై ఆరోపణలు చేయటం కలకలం రేపుతోంది.

**అవినీతి వ్యాఖ్యల వెనుక**

నిజానికి కడియం శ్రీహరికి.. స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే రాజయ్యకు అస్సలు పడట్లేదు. ఈ ఇద్దరి మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమనేంతలా పరిస్థితులున్నాయన్న సంగతి గులాబీ పార్టీ బాస్ తెలియనిది కాదు. ఇద్దరూ ఒకే పార్టీకి చెందిన వారైనప్పటికీ ఒకరిపై ఒకరు తీవ్ర వ్యాఖ్యలు చేసుకోవడం, సవాళ్లు చేసుకోవడం బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న గందరగోళ పరిస్థితిని తెలియజేస్తోంది. అయితే ఇప్పుడు ఏకంగా.. స్టేషన్ ఘన్‌పూర్‌లో అవినీతి పెరిగిపోయిందని మీడియా ముందే వ్యాఖ్యానించడంపై పార్టీ క్యాడర్ లో అయోమయం సృష్టిస్తుంది. అంతేకాదు.. ఈ ఎమ్మెల్యే అభివృద్ధి చేసిందేమీ లేదని.. తాను మంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి జరిగిందని పరోక్షంగా కడియం వ్యాఖ్యాలు ఉండటం కూడా తాజా వివాదానికి కారణంగా మారింది.

**వ్యూహం ప్రకారమేనా**

కడియం తన హయాంలో ఏమేం అభివృద్ధి చేశానో కూడా చెప్పుకోవడం చూస్తే పరిస్థితులు బాగా దిగజారాయని అనిపిస్తుంది. ఇవన్నీ ఒక ఎత్తయితే.. రాబోయే రోజుల్లో తనను ఆశీర్వదించాలని ప్రజలను కడియం రెక్వెస్ట్ చేయడం ఇవన్నీ చూస్తుంటే.. అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి రాజయ్యను కాదని.. కడియంకే టికెట్ ఇస్తారని స్పష్టంగా అర్థమవుతోంది. కాగా, రాజయ్యపై లెక్కలేనన్ని ఆరోపణలు ఉన్నాయన్న విషయాన్ని ఇటీవల ఓ వర్గం సోషల్ మీడియా వేదికగా బాగా ప్రచారం చేయడం కూడా ఇందులో వ్యూహం అనిపిస్తుంది. అంతేకాదు.. రాజయ్య ఆ మధ్య గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి.. వేరే పార్టీలోకి జంప్ అవుతారని కూడా సోషల్ మీడియాలో జోరుగా వార్తలు షికారు చేస్తున్నాయి.


**అందుకేనా కడియం దూకుడు**

ఇప్పటికే సీఎం కేసీఆర్ 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రహస్య సర్వేలు చేయించి మరీ ఎమ్మెల్యేల జాబితాను రెడీ చేశారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే జులై-15న 80 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను రిలీజ్ చేయడానికి కేసీఆర్ సన్నాహాలు చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు చెప్పుకంటున్నాయి. అయితే మిగిలిన 39 స్థానాల్లో పొత్తులో సర్దుబాటు, కొందరు సిట్టింగ్‌లను మార్చడం లాంటివి జరుగుతాయని తెలుస్తోంది. బహుశా ఆ టికెట్ ఇవ్వని జాబితాలో రాజయ్య పేరు కూడా ఉందేమోనని.. అందుకే ఆ విషయం తెలుసుకున్న కడియం ఇలా కామెంట్స్ చేస్తున్నారని నియోజకవర్గంలో కార్యకర్తలు, అభిమానులు చెప్పుకుంటున్నారు. ఫైనల్‌గా గులాబీ బాస్ తీసుకునే నిర్ణయం ఏంటనే దానిపై నియోజకవర్గంలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి మరి.

# కేసీఆర్ చర్చకు సిద్ధమా..

**విశాలభారతి స్టేట్ బ్యూరో :** తెలంగాణకు కేంద్రం ఇచ్చిన రూ.5 లక్షల కోట్ల నిధులను లెక్కలతో సహ వివరించాలని, దీనిపై బహిరంగ చర్చకు బీజేపీ సిద్ధం. మరి సీఎం కేసీఆర్ చర్చకు సిద్ధంగా ఉన్నారా అంటూ బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి దమ్ముంటే తెలంగాణ అభివృద్ధి కోసం ఎన్ని నిధులు ఖర్చు చేశారు...ఎంత అప్పు చేశారనే అంశాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో 45 సీట్లు వస్తాయని రేవంత్ రెడ్డి చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. ఉపఎన్నికల్లో డిపాజిట్లే రాని పార్టీకి అన్ని సీట్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయించుకున్న సర్వేలో 45 సీట్లు వస్తాయని రాసుకోవడం కంటే.. 100 సీట్లు వస్తాయని కూడా చెప్పుకోలేని స్థితిలో ఆ పార్టీ నేతలున్నారని ఎద్దేవా చేశారు. మహా జనసంపర్క్ అభియాన్‌లో భాగంగా బండి సంజయ్ కుమార్ ఆదివారం కరీంనగర్ వచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ...ప్రజలకు మంచి చేస్తున్న పథకాలను రద్దు చేయాలనుకోవడం మూర[illegible]త్వమేనని అన్నారు. అదే సమయంలో పథకాలు మంచివైనా ప్రజలకు న్యాయం జరగకపోతే ఆ పథకంలోని లోపాలను సరిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే బీజేపీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌లోని లోపాలను సరిదిద్ది అందరికీ న్యాయం చేస్తామని చెప్పామని తెలిపారు. ఎందుకంటే ధరణి కేసీఆర్ కుటుంబానికే లాభం జరుగుతోంది. దానిని సరిదిద్ది ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తామన్నారు. మరోవైపు, పార్లమెంట్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసే పని చేస్తున్నాయన్నారు. రెండు పార్టీలు కలిసే పరేడ్ చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే 30 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు డబ్బు పంపిణీ చేస్తోంది కేసీఆరేనని అన్నారు. బీజేపీని దెబ్బతీసి కాంగ్రెస్ గ్రాఫ్ పెంచాలని చూస్తున్నదే అతనేనని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసే పోటీ చేస్తాయని జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా చెప్పారని.. ఎవరు.. ఎవరితో పొత్తు పెట్టుకున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి 45 సీట్లు వస్తాయని, బీఆర్ఎస్ కు కాంగ్రెస్సే ప్రత్యామ్నాయం అవుతుందని చెప్పడం పెద్ద జోక్ అన్నారు. డిపాజిట్లే రాని పార్టీ కాంగ్రెస్.. బీఆర్ఎస్ కు ఎట్లా ప్రత్యామ్నాయం ఎలా అవుతుందని ఎద్దేవా చేశారు. దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాలేదన్నారు. ప్రభుత్వంపై కొట్లాడితే ఆ పార్టీకి ఎందుకు డిపాజిట్లు రావు? అని ప్రశ్నించారు. ప్రజల తరపున కొట్లాడుతున్న ఏకైక పార్టీ బీజేపీనేనని అన్నారు. తెలంగాణకు రూ.5 లక్షల కోట్ల నిధులిచ్చామని మేం లెక్కలతో సహ వివరించామన్నారు. దీనిపై చర్చకు సిద్ధమా అంటూ సీఎం కేసీఆర్ కు బండి సంజయ్ సవాల్ విసిరారు. మహిళల దుస్తులపై హోంమంత్రి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. అసలు ఈ రాష్ట్రానికి హోం మంత్రి ఉన్నడా.. లేడా అని ఎద్దేవా చేశారు. హిందు మహిళల పుస్తెలతాడు తీయించినప్పుడు, బొట్టు తీయించినప్పుడు, పూలు, గాజులు, వాచీలు తీసేయించినప్పుడు హోంమంత్రి ఎటు పోయిండన్నాడు. వ్యక్తులపై ఆధారపడి పని చేసే పార్టీ బీజేపీ కాదన్నారు. పార్టీ సింబల్ పై ఎవరు పోటీ చేసినా గెలిచే విధంగా బీజేపీని గ్రౌండ్ లెవెల్ నుంచి బలోపేతం చేస్తున్నామన్నారు. జీహెచ్ఎంసీలో గెలిచినం.. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. దేశ రెండో రాజధానిగా హైదరాబాద్ ఉండాలని విద్యాసాగర్ రావు చేసిన వ్యాఖ్యలపై తానేమీ మాట్లాడన్నారు. వారినే అడిగి పార్టీలో చర్చించి మాట్లాడతానని, ఏది చేసినా తెలంగాణ ప్రయోజనాలకు అనుగుణంగా, ప్రజలకు లాభం కలిగేలా నిర్ణయాలు ఉంటాయో తప్పా.. అందుకు భిన్నంగా బీజేపీ పని చేయబోదన్నారు.

# టాలీవుడ్‌లో మరో విషాదం



**విశాలభారతి స్టేట్ బ్యూరో:** టాలీవుడ్‌లో మరో విషాదం నెలకొంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ రాకేశ్ మాస్టర్(53) అనారోగ్యంతో కన్ను మూశారు. వారం రోజుల క్రితం వైజాగ్ నుంచి హైదరాబాద్ వచ్చిన ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం ఆయనకు రక్త విరోచనాలు అయ్యాయి. దీంతో ఆయన పరిస్థితి పూర్తిగా విషమించింది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆయన్ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు రాకేశ్ మాస్టర్ ప్రాణాలు కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించారు. కానీ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు తెలిపారు. ఆయన మరణవార్త వినగానే...ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు అభిమానులతో పాటు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. రాకేశ్ మాస్టర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 1968లో తిరుపతిలో జన్మించారాయన. ఆయన అసలు పేరు ఎస్.రామారావు. ఈయనకు నలుగురు అక్కలు, ఒక అన్న, ఒక తమ్ముడు ఉన్నారు. హైదరాబాద్లో ముక్కురాజు మాస్టర్ దగ్గర కొంతకాలం పనిచేశారు రాకేశ్. ఈ క్రమంలోనే బుల్లితెరపై 'ఆట' డ్యాన్స్ షోతో డ్యాన్సర్గా కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. అలా ఎన్నో విజయవంతమైన పాటలకు కొరియోగ్రఫీ చేశారు. దాదాపు 1500 సినిమాలకు పనిచేశారు. 'లాహిరి లాహిరి లాహిరిలో', 'చిరునవ్వుతో', 'దేవదాసు', 'అమ్మో పోలీసోళ్లు', 'సీతయ్య' సహా పలు సూపర్ హిట్ సినిమాలకు రాకేశ్ కొరియోగ్రఫీ చేశారు. అలానే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూ టాక్ ఆఫ్ ది సోషల్మీడియాగా నిలిచేవారు. దీంతో ఆయన మతిస్థిమితం కోల్పోయారని కూడా చాలా మంది విమర్శించారు. ఇకపోతే ఆయన ఈటీవీలో ప్రసారమయ్యే 'జబర్దస్త్'షోలోనూ ఆయన పలు ఎపిసోడ్స్‌లో నటించి స్పెషల్ అట్రాక్షన్గా నిలిచారు. కాగా, ప్రస్తుతం టాలీవుడ్లో టాప్ కొరియోగ్రాఫర్గా కొనసాగుతున్న శేఖర్ మాస్టర్, జానీ మాస్టర్ సహా మరికొందరు ఆయన శిష్యులే.

## డబుల్''కు మంగళం..

# గృహలక్ష్మికి స్వాగతం

- సాంకేతికంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలకు సవాలక్ష అడ్డంకులు
- ఇదో ఫెయిల్యూర్ స్కీమ్ కింద జమ కట్టిన సర్కార్...
- సొంతింటి జాగా ఉంటే గృహలక్ష్మీ కింద మూడు లక్షలు...
- జాగా లేకపోతే .. ప్రభుత్వ స్థలాల పంపిణీ...
- ప్రజల్లో డబుల్ బెడ్ రూం స్కీంపై వ్యతిరేకత పోగొట్టేందుకు సర్కార్ కొత్త యోచన...



**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి :** తెలంగాణ రాకముందు కేసీఆర్ ప్రకటించిన డబుల్ బెడ్ రూం పథకంపై ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. కానీ అది ఆచరణలో సాధ్యం కాలేదు. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో అమలు కాని పథకాల లిస్టులో.. అట్టర్ ఫ్లాప్ అయిన పథకాల జాబితాలో నెంబర్ వన్ పొజిషన్‌లో ఉంది ఈ పథకమే. అందుకే కేసీఆర్ దీనికి దిద్దుబాటు చర్యలు చేపట్టారు. డుబల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలకు సర్కార్ స్థలం కావాలె. అది దొరికితే కాంట్రాక్టర్ దొరకడు. అతనికి గిట్టుబాటు కాదు. మధ్యలో వదిలేసి వెళ్తాడు. దీంతో ఇవి చాలా చోట్ల కట్టిన వాటిని అలాగే పడిత్‌గా వదిలేశారు. కొన్ని చోట్ల బూత్ బంగ్లాలుగా మారాయి కానీ.. వాటిని మాత్రం లబ్దిదారులకు పంచలేదు. ఎందుకంటే వేలాది మంది దరఖాస్తులు చేసుకుంటే పదుల సంఖ్యలో అవి ఇస్తే మిగితా వారి చేత ఛీ కొట్టించుకుని వ్యతిరేకత మూటగట్టుకోవడమే అవుతుంది.

అందుకే దీన్ని ఎంక్వైరీ పేరుతో, రిజర్వేషన్ల ప్రకారంగా, లాటరీ పద్ధతిన అని ఏవేవో సాకులు బుతూ పంపిణీ చేయకుండా తప్పించుకుంటూ వస్తున్నా... ఎన్నికల సమయానికి తమ సొంతింటి కల నెరవేలేదనే నిలదీతలు సర్కార్ తప్పేలా లేవు. దీంతో సొంత జాగా ఉన్న వారికి గృహలక్ష్మీ పథకం కింద మూడు లక్షల రూపాయల స్కీంను ప్రవేశ పెట్టింది. అదీ ఇంకా ఆదిలేదు అంతం లేదు. సమయం పడుతుంది. కానీ ఆలోపే వందలాది, వేలాది దరఖాస్తులు వచ్చిపడ్డాయి. దీనికీ ప్రజల నుంచి విమర్శలు వచ్చి పడ్డాయి. సొంత జాగా ఉన్న వారికి గృహలక్ష్మీ పథకం కింద మూడు లక్షల రూపాయల స్కీంను ప్రవేశ పెట్టింది. అదీ ఇంకా ఆదిలేదు అంతం లేదు. సమయం పడుతుంది. కానీ ఆలోపే వందలాది, వేలాది దరఖాస్తులు వచ్చిపడ్డాయి. దీనికీ ప్రజల నుంచి విమర్శలు వచ్చి పడ్డాయి. సొంత జాగా ఉన్నోళ్లకు ఇస్తారు సరే.. అసలు జాగానే లేనివాళ్ల పరిస్థితి ఏందీ..? అనే నిలదీతలకు ప్రభుత్వం ....సర్కార్ జాగాలను గుర్తించాలని అధికారులను, ఎమ్మెల్యేలను ఆదేశించింది. ఎక్కడ ప్రభుత్వ స్థలాలుంటే అక్కడ పేదలకు పంచాలని ఆదేశించింది. కానీ చాలా చోట్ల ప్రభుత్వ స్థలాలు కనుమరుగైపోయాయి. కబ్జాల కోరల్లో చిక్కుకున్నాయి. ఎలా ఇస్తారు...? ఇదీ ప్రభుత్వానికి తలనొప్పే. ఆది నుంచి హౌసింగ్ స్కీం.. ఏది తీసుకున్న సర్కార్ మెడకు గుదిబండలా మరింది. వచ్చేది ఎన్నికల సీజన్. దీన్ని ఎలా గట్టుక్కుతారు..? ఏం మాటాలు చెబుతారు...? ఇంకా ఏం హామీలిస్తారో చూడాలి. ఇదిలా ఉంటే నగరంలో న్యూ కలెక్టరేట్ పరిసరాలలో, గిరిరాజ్ కాలేజ్ సమీపంలో సీపీఎం పేదలతో గుడెసెలు వేయించి సొంతింటి స్థలాలు కావాలని కొద్ది రోజులుగా పోరాడుతున్నారు. ఇవి వచ్చేవి కావు.. వాళ్లు ఇచ్చేవి కావు.. కానీ మధ్య దళారీలు ఒక్కొక్కరి వద్ద ఐదు వేల రూపాయలు వసూలు చేస్తూ మీకు పక్కగా జాగా ఇప్పిస్తామని సందట్లో సడేమియాలా ఆ పేదల నుంచి వసూళ్లు చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

### లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ధరఖాస్తు గడువు పెంచాలి

**కోదాడ - విశాలభారతి :** తెలంగాణ ప్రభుత్వం చేతి వృత్తులు, కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసే పథకానికి చివరి తేదీ గడువుని పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందే లబ్ధిదారులకు జూన్ 6 నుండి జూన్ 20వ తారీకు వరకు మాత్రమే లబ్ధిదారులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు పెట్టుకునే అవకాశం కల్పించింది, కానీ సాంకేతిక సమస్యల వలన రెండు రోజులు సర్వర్ పనిచేయకపోవడం వలన లబ్ధిదారులు తమ దరఖాస్తులను ఆన్లైన్ చేసుకోవటంలో జాప్యం జరిగిందని ప్రభుత్వము సంబంధిత ఉన్నతాధికారులు ఈ పథకానికి సంబంధించిన చివరి తేదీని పొడిగించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆన్లైన్ లో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు.



## బీఎస్పీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

**మునగాల - విశాలభారతి :** మండల పరిధిలోని రేపాల గ్రామంలో అత్యంత పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలకు బీఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ నిత్యావసర సరుకులను అందజేసినట్లు బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు అనంతుల శ్రీను తెలిపారు. గ్రామంలో ఇటీవల మరణించిన మాచర్ల రంగయ్య, సోమపొంగు సాయిరాంకు ఇటీవల గాయపడగా, పెన్షన్ రాక ఒంటరిగా జీవనం కొనసాగిస్తున్న సోమపొంగు కనకమ్మ కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. బీఎస్పీ రాష్ట్రంలో పేదల కోసం నిరంతరం పని చేసే పార్టీ అని ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ని ముఖ్యమంత్రిని, పిల్లుట్ల శ్రీనివాస్ ను కోదాడ ఎమ్మెల్యేగా చేసేందుకు బహుజన ప్రజలు ఆలోచించాలని అప్పుడే పేదరికం లేకుండా పోతోందని అన్నారు. నిరుపేదలకు బహుజనులు బీఎస్పీ ఎలప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల ఉపాధ్యక్షులు సోమపొంగు కార్తీక్, మండల జనరల్ సెక్రటరీ రామకృష్ణ, సెక్రటరీలు చిట్టిబాబు, సోమపంగు బాలు, రేపాల గ్రామ శాఖ అధ్యక్షుడు చిర్ర గురవయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ఇంటింటికి నల్లాలు, స్వచ్ఛమైన తాగునీరు సరఫరా





**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఇందల్వాయి మండల కేంద్రంలో నీటి శుద్ధి కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మంచినీళ్ల పండగ తాగునీటి విజయాలపై సభ కార్యక్రమంలో టిఎస్ఆర్టిసి చైర్మన్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ గారు మాట్లాడుతూ.. తెలంగాణ మంచినీళ్ల పండుగ మిషన్ భగీరథ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ప్రతి ఇంటింటికి తాగునీటి అందించడం కోసం, ఖర్చు చేసిన వివరాలు : ఇలా డిచ్పల్లి మండలం 52 గ్రామాలకు, 172 కిలోమీటర్ల పైప్ లైన్, 40 కొత్తగా నిర్మించిన ట్యాంక్, మొత్తం బిగించిన నల్లలు 15033, ఖర్చు మొత్తం ఖర్చు 147 కోట్లు.

ఇందల్వాయి మండలం 40 గ్రామాలకు, 101 కిలోమీటర్ల పైప్ లైన్, 31 కొత్తగా నిర్మించిన ట్యాంక్, మొత్తం బిగించిన నల్లలు 11496, ఖర్చు మొత్తం ఖర్చు 108 కోట్లు.ధర్పల్లి మండలం 38 గ్రామాలకు, 76 కిలోమీటర్ల పైప్ లైన్, 24 కొత్తగా నిర్మించిన ట్యాంక్, మొత్తం బిగించిన నల్లలు 5848, ఖర్చు మొత్తం ఖర్చు 58 కోట్లు.సిరికొండ మండలం 70 గ్రామాలకు, 103 కిలోమీటర్ల పైప్ లైన్, 43 కొత్తగా నిర్మించిన ట్యాంక్, మొత్తం బిగించిన నల్లలు 10967, ఖర్చు మొత్తం ఖర్చు 106 కోట్లు.నిజామాబాద్ రూరల్ మండలం 24 గ్రామాలకు, 38 కిలోమీటర్ల పైప్ లైన్, 6 కొత్తగా నిర్మించిన ట్యాంక్, మొత్తం బిగించిన నల్లలు 3683, ఖర్చు మొత్తం ఖర్చు 35 కోట్లు. ఏడు మండలాల కలిపి మొత్తం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 612 కోట్లతో పైప్ లైన్ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు.మిషన్ భగీరథకు అవార్డుల పంట 2019లో మిషన్ భగీరథ పథకానికి నేషనల్ వాటర్ కమిషన్ అవార్డు కింద ప్రథమ బహుమతి లభించింది. దీనికింద రూ.2 లక్షల నగదు బహుమతి దక్కింది. గ్రామీణ ప్రాంతాలకు నల్లా కనెక్షన్ల ద్వారా నీటిని పంపిణీ చేస్తున్నందుకు జల్ జీవన్ అవార్డ్స్ 2022 కింద ప్రథమ బహుమతి లభించింది. వీటితోపాటు మరెన్నో అవార్డులు, రివార్డులను మిషన్ భగీరథ పథకం దక్కించుకున్నదని గుర్తు చేశారు . మిషన్ భగీరథ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కాపీ కొట్టి హర్ ఘర్ జల్ అనే పేరుతో అమలు చేస్తుండటం తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. చెక్ డ్యాంల నిర్మాణంత బావుల్లో ఊటలు నేడు చూస్తున్నామని

సమైక్య రాష్ట్రంలో నీటి సమస్యతో దశాబ్దాల పాటు ఇబ్బందులు పడ్డ ప్రజలకు.. స్వరాష్ట్రంలో 'మిషన్ భగీరథ'తో సీఎం కేసీఆర్ శాశ్వత పరిష్కారం చూపించారని అన్నారు.పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో స్వరాష్ట్రంలో తీరిన తాగునీటి కష్టాలు. దేశంలో 100 % తాగునీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. మిషన్ భగీరథతో ఇంటింటికీ స్వచ్ఛ జలాలు అందుతున్నయా. తాగునీటి పంపిణీలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ ప్రశంస అందించింది అని అన్నారు.నీళ్ల ట్యాంకర్ల వద్ద బిందెడు నీటి కోసం ఆడబిడ్డల సిగపట్లు నాడు. కిలోమీటర్ల దూరం నడిచి వాగులు, వంకల్లో చెలిమలు తవ్వుకొని నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితులు నాడు, వ్యవసాయ బావుల వద్ద నీటి కోసం భగీరథ యత్నాలు'.. ఇదంతా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత ప్రజలు పడిన క'న్నీటి' కష్టాలు. మనిషి బతికేందుకు అత్యవ సరమైన నీటి సౌలతి కల్పించ డంపై నాటి పాలకుల నిర్లక్ష్యంతో నాడు బిందెడు నీటి కోసం అపసోపాలు పడేవారు. నిత్యం సర్పంచులు మా గ్రామాలకు బోర్లు కావాలని అడిగేవారు, తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు నీటి కష్టాలు తొలగించేందుకు కంకణం కట్టుకొన్నారు. భవిష్యత్తు తరాలకు నీటి సమస్యలు రాకూడదని పక్కా ప్రణాళికలు రచించారు. మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టారు. పక్కా ప్రణాళికతో ప్రస్తుతం ఇంటింటికీ స్వచ్ఛమైన నీరు సరఫరా చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది అని తెలిపారు.వివిధ తండాలకు గ్రామ పంచాయతీ భవనం కొరకు ఒక గ్రామ పంచాయతీకి ₹ 20 లక్షల రూపాయలు, ఇవే కాకుండా, ప్రతి తండాలో సీసీ రోడ్ల కోసం డ్రైనేజీల నిర్మాణం కోసం ₹ 10, పది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అదేవిధంగా రూరల్ నియోజకవర్గంలో 70 దేవాలయాలు నిర్మించుకోవడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరికీ, యువకులకు ముఖ్యంగా చదువుకున్న యువతీ యువకులకు ఒకటే తెలియజేస్తున్న, బిజెపి పార్టీ చెప్పే అబద్ధాలను నమ్ముతున్న యువకులు మేలుకోవాలి మన దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోధీ ₹ 100 లక్షల కోట్లు అప్పులు చేశారు, అప్పు చేసి మరి ఏ గ్రామానికి అయినా రూపాయి ఇచ్చిండా అంటే అది లేదు, అబద్ధ ప్రచారాలు చేసుకోవడం మతాన్ని అడ్డం పెట్టుకొని, ముఖ్యంగా రామున్ని అడ్డం పెట్టుకొని, రావణాసుడులా రాజకీయం చేస్తున్నా బిజెపి పార్టీ, యువతను తప్పుదోవ పట్టిస్తూ మత రాజకీయం చేయడం తప్ప ప్రజలకు చేసింది శూన్యం. ప్రభుత్వ ఆస్తుల్ని ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నాడు, వారి దగ్గర ఉన్న వ్యక్తులు 15 లక్షల కోట్ల రూపాయలు అప్పుచేసి ప్రభుత్వానికి ఎగబెట్టి వేరే దేశానికి పారిపోయారు, ఇలాంటి దుర్మార్గులకు ఇలాంటి బీజేపీ పార్టీకి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ , స్థానిక ఎంపీపీ రమేష్ నాయక్ , వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, మండల అధ్యక్షులు చిలువేరి దాసు , సొసైటీ చైర్మన్ గోవర్ధన్ గారు, సీనియర్ నాయకులు పాశం కుమార్ , సత్యనారాయణ , పులి వసంత గారు, వివిధ మండలాలకు చెందిన జడ్పిటిసిలు, ఎంపీపీలు, మండల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు, మిషన్ భగీరథ అధికారులు, తాగునీటి శాఖ అధికారులు, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏ పల్లెలో చూసినా పానీ పట్టు యుద్ధాలు

- నాడు తాగడానికే మంచినీళ్లు లేక తెలంగాణ వెతలు.
- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- మహిళలకు మంచినీటి కష్టాలు దూరం చేసిన సీఎం కేసీఆర్.
- ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కష్ట పడుతున్నా.
- మళ్ళీ నన్ను దీవించి 60వేలకు మెజార్టీతో గెలిపించండి.
- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** నాడు ప్రతీ కంట్లో కన్నీళ్లు,నేడు ప్రతీ ఇంట్లో మంచినీళ్లు. శుద్ధమైన నీటిని ఇంటింటికీ నల్లాల ద్వారా సరఫరా చేస్తూ తాగునీటి శకానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్. కేసీఆర్ తెలంగాణ ప్రజల పాలిట దేవుడు అని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అర్గుల్ శివారులోని మిషన్ భగీరథ గ్రిడ్ వద్ద జరిగిన "మంచి నీళ్ల పండుగ" కార్యక్రమంలో జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిషన్ భగీరథ వంటి సక్సెస్ ఫుల్ ప్రాజెక్టు ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు.

**'నాడు బస్తీల్లో పొద్దున లేస్తే నీళ్ళ కోసం బిందెలతో కుస్తీలు.**

ఏ పల్లెలో చూసినా 'పానీ' పట్టు యుద్ధాలు. మంచి నీళ్ళు లేక ఫ్లోరైడ్ భూతం అప్పట్లో నల్లగొండ జిల్లాను కబళించింది. ఫ్లోరైడ్ బాధతో యవ్వనంలోనే వృద్ధాప్యం దాపురించిన నల్గొండ జిల్లా ప్రజల దుస్థితి చూసి కేసీఆర్ గుండె బరువెక్కిందని అన్నారు . మహిళలకు ఒక రోజులో ఆరేడు గంటలు మంచినీటి కోసం పోరాటమే. గుక్కెడు నీళ్ళ కోసం మైళ్ళ కొద్ది నడక. మంచినీటికోసం మహిళల మధ్య కొట్లాటలు. ఆర్మూర్ లోని రాజారాం నగర్ లో మంచినీటి కోసం హత్య కూడా జరిగింది. మంచినీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు పిల్లను కూడా ఇచ్చే వారు కాదు. ఇదీ తెలంగాణ పట్ల సమైక్య పాలకుల నిర్లక్ష్యం అని వివరించారు. నాడు తాగడానికే మంచినీళ్లు లేక తెలంగాణ వెతలు. నేడు దేశాన్నే మురిపిస్తున్న మంచినీటి కథలు. స్వర్గం నుంచి గంగా నదిని భూమికి తీసుకువచ్చిన రాజు భగీరథుడు అయితే నేడు కృష్ణా, గోదావరి జలసిరితో తెలంగాణలో తాగు,సాగు నీటి గోస లేకుండా చేసిన అపర భగీరథుడు కేసీఆర్. 199697లో సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కేసీఆర్ రూ.100 కోట్లతో మానేరు మంచినీళ్ల పథకం అనే ప్రాజెక్టును రూపొందించారు. లోయర్ మానేర్ డ్యామ్ నుంచి నీటిని సేకరించి సిద్దిపేట నియోజకవర్గవ్యాప్తంగా 180 గ్రామాల్లోని ఇంటింటికీ సరఫరా చేశారు. ఈ గొప్ప భగీరథ ప్రయత్నం నుంచి పుట్టిందే మిషన్ భగీరథ స్కీమ్. రాష్ట్రం వచ్చిన తరువాత కేసీఆర్ సిద్దిపేట అనుభవంతో మిషన్ భగీరథ కు శ్రీకారం చుట్టారు. లక్ష్యం పెద్దది, సంకల్పం గొప్పది పేర్కొన్నారు.అప్పట్లోనే సీఎంగా ఉన్న కేసీఆర్ వెనక్కి తగ్గలేదు ఉన్నట్టు 2018 నాటికి ఈ మంచినీటి ప్రాజెక్టును పూర్తి చేయకుంటే 2019లో ఓట్లు అడగనని కేసీఆర్ శపథం చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల నాటికి ఈ ప్రాజెక్టు విజయవంతంగా పూర్తయింది. ప్రాజెక్టు పూర్తయి ప్రతి గ్రామంకు మంచినీటి సరఫరా జరిగింది. ప్రతి ఇంటినీ నల్లాల ద్వారా తరతరాలుగా దాహార్తితో ఎండిన ప్రతి గొంతునీ తడిపినై. నాటి నీళ్ల కష్టాలు.. మాయమ య్యాయి అని గుర్తు చేశారు.

ప్రతి ఇంటికీ పైపుల ద్వారా నీటిని అందిస్తున్న భారతదేశంలోని ఏకైక రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు.ఈ పథకం నిర్మాణ వ్యయం రూ. 42,000 కోట్లు కాగా కృష్ణ, గోదావరి నదులతోపాటు ఇతర జలాశయాల ఆధారంగా ఒక లక్షా 40వేల 671 కిలోమీటర్లు పైపులైన్ల నిర్మాణం చేపట్టి ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశారని అన్నారు. రాష్ట్రంలోని 24,000 గ్రామాలు, 65 పట్టణాల్లోని ప్రతి ఇంటికీ తాగునీటి సరఫరా జరుగుతోంది' అని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టు లో భాగంగా 450 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 317 కిలోమీటర్లు పైపు లైన్ ఏర్పాటు చేసి 88 ఓవర్ హెడ్ ట్యాంక్ ల ద్వారా ఆర్మూర్ నియోజకవర్గంలో ఇంటింటికీ మంచినీటి సరఫరా చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా మిషన్ భగీరథ పథకం చేపట్టి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన దమ్మున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. మహిళలకు మంచినీటి కష్టాలు దూరం చేసిన మనసున్న మహా రాజు.తెలంగాణ రాష్ట్రం లో మహిళలదే రాజ్యం. ఉచిత ప్రసవాలు, కేసీఆర్ కిట్, తల్లీ పిల్లకు పౌష్టికాహారం, గృహ లక్ష్మీ ద్వారా మహిళల పేరుతోనే ఇండ్ల నిర్మాణం కోసం రూ .3లక్షల చొప్పున ఇవ్వాలని నిర్ణయించడం వంటివి మహిళల పట్ల సీఎం కేసీఆర్ కు ఉన్న గౌరవానికి నిదర్శనం తెలిపారు. కేసీఆర్ ప్రధాని అయితే దేశానికే మేలు జరుగుతుంది. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా చరిత్ర లిఖిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. నేను ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కష్ట పడుతున్నా. మళ్ళీ నన్ను దీవించి 60వేలకు మెజార్టీతో గెలిపించండి అని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వచ్చిన ప్రజలతో అభ్యర్దించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా పరిషత్ ఛైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, వైస్ ఛైర్మన్ రజితా యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ పండిత్ వినితాపవన్, వైస్ ఛైర్మన్ మున్నుభాయ్, కౌన్సిలర్లు, ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య, మాక్లూర్ వైస్ ఎంపీపీ సుక్కి సుధాకర్, ఆర్మూర్, బోధన్ నియోజకవర్గాలకు చెందిన గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, బీఆర్ఎస్ పార్టీ నందిపేట్ మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్,సీనియర్ నాయకులు, అధికారులు,మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## టీయూ వీసీగా ఐఏఎస్ కావాలెను

- మళ్లీ ప్రొఫెసర్లే ఇంచార్జిలుగా వస్తే... ఇదే గతి అంతే సంగతులు
- ఆందోళన పడుతున్న విద్యార్థులు ఈసీ మెంబర్లు.
- ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుంటేనే వర్సిటీ బాగుపడుతుంది

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** తెలంగాణ వర్సిటీనీ పట్టి పీడించి రక్తం పీల్చిన వీసీ జలగ కటకటాలు లెక్కిస్తోంది. పీడ విరగడైంది. సంబురాలు చేసుకున్నారంతా. కానీ వ్యవస్థను మొత్తం కుప్పకూల్చి అవినీతిమయం చేసి ఆగమాగం బతుకు చేసిన వీసీ చేష్టలను, జరిగిన నష్టాన్ని పూడ్చాలంటే మళ్లీ ఏదో ఒక ప్రొఫెసర్‌కు ఇన్చార్జి బాధ్యతలిస్తే... ఇగో ఇలాగే మన రవీందర్ గుప్తా లాగా నాది స్వయం ప్రతిపత్తి అంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరించి మళ్లీ కథ మొదటికే తెస్తాడనే అభిప్రాయం ఉంది. సోమవారం నాటికి కొత్త వీసీని తేవాలని ప్రభుత్వం యోచిస్తోంది. కొత్త వీసీగా ఓ ఐఏఎస్ అధికారి అయితేనే బెటర్ అనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. గతంలో ఐఏఎస్‌లు వీసీలుగా చేసి అంతో ఇంతో వర్సిటీ ప్రతిష్టను ఇనుమడింపజేశారు.నీతూప్రసాద్, పార్థసారథి తదితరులు, శైలజా రామయ్యార్ తదితరులు వీసీగా చేసి ఆ పదవికి వన్నె తెచ్చారు. అంతిమంగా ఈ ఐఏఎస్ ఆఫీసర్లు వీసీలుగా ఉంటే ప్రభుత్వ కనుసన్నల్లో నడుస్తారు. రూల్స్ ఫాలో అవుతారు. ఎక్కడా అవినీతికి ఆస్కారం ఉండదు. ఎవరైనా బలవంతపెట్టినా రిలీవ్ అయినా అవుతారు.. కానీ ఇష్టానుసారం వర్సిటీని అవినీతి ప్రతిష్ట పాలు చెయ్యరు. గతంలో ఇది రూఢీ అయ్యింది. రవీందర్ గుప్తా ఇంత రచ్చ చేసి ప్రభుత్వాన్నే పరేషాన్ చేసి పరువును బజారుకీడ్చిన ఉదంతం ఉండనే ఉంది కాబట్టి.. ఎవరో ఒక ప్రొఫెసర్‌ను వేస్తే సరిపోతుంది.. ఇన్చార్జిగా అంటే.. దీన్ని బాగు చేయడం.. పూర్వవైభవం తేవడం కల్ల. ఇంతా చేసి మళ్లీ కథ మొదటికే తెస్తారా..? ఐఏఎస్‌ను నియమించి వర్సిటీని గాడిన పెడతారా...? ఇప్పుడు ఈ చర్చ విద్యార్థి, ఈసీ మెంబర్లలో కీలకంగా మారింది.

## పెద్దింటి రంగారెడ్డి అక్రమ అరెస్టును ఖండించండి

**నూతనకల్ - విశాలభారతి :** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నూతనకల్ మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో మిషన్ భగీరథ వద్ద ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనికి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వస్తున్నారనే పేరుతో అక్రమంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ పెద్దింటి రంగారెడ్డిని ముందస్తు అరెస్టు చేయడంను ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య ఖండించారు. ఈ ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను మరొకసారి మోసం చేస్తూ హ్యాట్రిక్ సాధించుటకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని అందులో భాగంగానే అక్రమంగా అరెస్టులు చేస్తూ నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అడుగడుగునా అనిచివేయుటకు కేసిఆర్ కుట్ర పన్నుతున్నారని ఇది తన పతనానికి దారితీస్తుందని విమర్శించారు. ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు దండుకునే కార్యక్రమాలను చేపట్టడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

### తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వారికి బంగారు తెలంగాణలో గుర్తింపు లేదు

**విశాలభారతి - సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని వైశ్య భవన్ లో మాజీ ఎంపిటిసి సూర శ్యామ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూర శ్యామ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వారికి బంగారు తెలంగాణలో గుర్తింపు లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర బ్యాంకు పై దాడి చేసిన ఘటనలో 10 మంది విద్యార్థులు తెలంగాణ కోసం జైలు కూడా వెళ్లి వచ్చారని అన్నారు. పెద్దపల్లి డివిజన్ పరిధిలోని సుల్తానాబాద్ లో ఓయూ జేఏసీ తరహాలో తెలంగాణ కోసం ఉద్యమాలు చేసామన్నారు. 2009 నుంచి సుల్తానాబాద్ చుట్టుపక్కల గ్రామాలలోని నాయకులు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు. ప్యాకేజీ తీసుకున్న వాడు పవర్ స్టార్ గా ఉన్నాడని, ఉద్యమం చేసినవాడు ఉత్తి స్టార్ గా మిగిలిపోయిండని, పార్టీ పరిస్థితి కూడా ఇలా తయారయిందని అన్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే ఉద్యమకారులను గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పించాలని సూర శ్యామ్ కోరారు.



## యువత అన్ని రంగాల్లో రాణించాలి.

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** ఈనెల 23 నుండి 24 తేదీలలో జపాన్ దేశంలోని కొచ్చిలో జరిగే ఏషియా జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన మిట్టపల్లి క్రీడాకారుడు గుండా వినయ్ ని రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ ఘనంగా సన్మానించి రవాణా ఖర్చులకోసం ఆర్థిక సాయం నగదును అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ క్రీడాకారుని ఉద్దేశించి మాట్లాడుతూ..జపాన్లో జరిగే ఛాంపియన్షిప్లో భారత జట్టును ముందు వరసలో నిలపడానికి కృషి చేయాలి విజయం సాధించుకొని రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జడ్పీటీసీ ఇందిరా లక్మి నర్సయ్య పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి బారాస సీనియర్ నాయకులు ఒడ్డం నర్సయ్య మిట్టపల్లి గ్రామ సర్పంచ్ తేలు గణేష్, ఎంపీటీసీ బాలగంగాధర్, , ఉప సర్పంచ్ తంగెళ్ల కిషన్, గ్రామ టిఆర్ఎస్ నాయకులు గంగరత్నం, గుండా అశోక్, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ ఇట్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.






# మల్లెపూల సాగు భలే బాగు

**ఆర్మూర్ - విశాలభారతి :** నందిపేట్ మండలానికి చెందిన షేక్ వల్లి తన సొంత వ్యవసాయ భూమి లో కోమట్పల్లి మెయిన్ రోడ్డుకు పక్కనే ఉన్న వ్యవసాయ క్షేత్రం మల్లెపూల సాగును సాగు చేస్తున్నారు మల్లె పూలు సాగు బాగుందని అన్నారు, మల్లె మొక్కలను ఒకసారి నాటుతే 20 నుండి 25 సంవత్సరాల వరకు పువ్వులను తెంపుకోవచ్చని మరియు ఈ మల్లెపూలు ఫిబ్రవరి నెలలో మొదలవుతుంది జులై చివరి మాసంలో ముగుస్తుందని గత 30 సంవత్సరాల నుండి షేక్ వల్లి మల్లె తోటను సాగుచేస్తూ శివారు ప్రాంతంలోని కోమటిపల్లి గ్రామస్తులచే శభాష్ అనిపించుకుంటున్నారు కోమటిపల్లిలో శుభకార్యాలకు తక్కువ ధరకే మల్లెపూలను విక్రయిస్తున్నారు

**మల్లె సాగులో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం**

షేక్ వల్లి వ్యవసాయ క్షేత్రంలో సాగుతున్న మల్లె తోటలో మల్లెపూలను తీయడానికి తన కుటుంబ సభ్యులు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారని మరియు వారి యొక్క ప్రోత్సాహంతోనే మల్లె తోటలో అధిక లాభాలను పొందుతున్నాడు వీరు తీసిన పూలను నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పూల మార్కెట్ కు తరలిస్తున్నాడు

**రవాణా భారం అధికమవుతుంది**

తీసిన పూలను విక్రయించడానికి ఇక్కడ మార్కెట్ లేకపోవడంతో జిల్లా కేంద్రానికి తీసుకుపోవడానికి రవాణా భారం అధికమవుతుంది ఆటో ఛార్జీలు ఎక్కువగా ఉండడంతో గిట్టుబాటు కావడం లేదు

# సంక్షేమానికి స్వర్ణ యుగం

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలకు స్వర్ణ యుగం నడుస్తుందని ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు పునరుద్ఘాటించారు. ఈ సందర్భం గా వరంగల్ జిల్లాలో నూతన బస్టాండ్ ప్రాంగణానికి ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు తో, పంచాయ తీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, టిఎస్ ఆర్టిసి చైర్మన్, శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా మంత్రి కేటీరామా రావు మాట్లాడుతూ..వరంగల్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం జి ప్లస్ ఐదు ఫ్లోర్ నమూనాతో కమర్షియల్ షాపింగ్ మాల్ లకు అనుగుణంగా నూతన బస్టాండ్, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి సహకారంతో టీఎస్ ఆర్టీసీ బస్టాండ్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం ఉంటుందని తెలిపారు.భవిష్యత్ తరానికి (Sky Way lines) అనుగుణంగా టిఎస్ఆర్టిసి నూతన బస్టాండ్ మెట్రోకు అనుసంధానం చేస్తామన్నారు. వరంగల్ మహానగర ప్రజల సౌకర్యార్థం రాబోవు కాలానికి అనుగుణంగా టిఎస్ఆర్టిసి ప్రయాణ ప్రాంగణాన్ని మెట్రోకు అనుసంధానంగా నూతన హంగులతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మాణం జరగనుందని చెప్పారు.కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ హోటల్స్ మాల్స్ లకు అనుగుణంగా నూతన ప్రయాణికుల ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.దీని యొక్క ప్రధాన ఉద్దేశం వరంగల్ మహానగర ప్రజలకు అందుబాటులో అధునాతన, సాంకేతిక, హంగులతో, అత్యాధునిక సౌకర్యాలతో టిఎస్ఆర్టిసి బస్టాండ్, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం. వరంగల్ మహా నగరంలో 32 ప్లాట్ఫాములతో కూడిన బస్టాండ్ కాంప్లెక్స్ కోసం 1 ఎకరాల 17 గుంటల విస్తీర్ణంతో నూతన బస్టాండు నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి తారక రామారావు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వారికి కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారికి టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఈ బస్ స్టేషన్ వరంగల్ రైల్వేకు, మెట్రోకు అనుసంధానంగా నిర్మాణం చేయడం జరుగుతుంది.

వరంగల్ బస్ స్టేషన్ కాంప్లెక్స్ రాబోయే తరానికి మెట్రో, కాజీపేట రైల్వే స్టేషన్ నుండి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు స్కైవాక్,ఎక్స్ లెటర్ల ద్వారా టిఎస్ఆర్టిసి బస్ స్టేషన్ కాంప్లెక్స్ ను నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ సుందర్ రాజు యాదవ్ , కరీంనగర్ ఈడి వినోద్ కుమార్, వరంగల్ ఆర్ఎం శ్రీలత తదితరులు పాల్గొన్నారు.





## అనారోగ్య బాధితుడికి రూ.2 లక్షల ఎల్ వో సీ

**ఆర్మూర్ - విశాలభారతి :** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన చికిత్స పొందలేని ఒక ఒక వ్యక్తికి పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అండగా నిలిచారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణానికి చెందిన డీ ఆర్ ఆర్ శశాంక్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడుకాగా మెరుగైన వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం అందించాలని అతడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డిని ఆశ్రయించారువెంటనే ఆయన సీఎం ఆర్ ఎఫ్ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చి రెండు లక్షల రూపాయల ఎల్ వో సీని మంజూరు చేయించారుజీవన్ రెడ్డి ఆదివారంవారం ఎల్ వో సీ చెక్కును అందజేశారుశశాంక్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, కాగా ఎల్ వో సీ మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు జీవన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## రిటైర్డ్ ఎంపీడీవో హత్యకు పాల్పడిన సుపారీ గ్యాంగ్ సభ్యుల అరెస్టు

**జనగామ - విశాలభారతి :** గత మూడు రోజుల క్రితం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ యంపిడిఓ నల్లా రామ కృష్ణయ్య (70) కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేసిన సుఫారీ గ్యాంగు చెందిన ఐదుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు నిందితులను బచ్చన్నపేట, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్టు చేయగా మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు.అరెస్టు చేసిన నిందితుల నుండి పోలీసులు ఒక కారు, మూడు సెల్‌ఫోన్లు, పదిహేనువేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1.గిరబోయిన అంజయ్య, తండ్రిపేరు ఆగయ్య, వయస్సు 55, గోపాల్ నగర్, బచ్చన్నపేట మండలం, జనగామ జిల్లా, 2. దోలకొండ శ్రీకాంత్, తండ్రిపేరు నర్సయ్య, వయస్సు 22, బచ్చన్నపేట, జనగామ జిల్లా 3.శివరాత్రి బాషా, అలియాస్ భాస్కర్, తండ్రి పేరు శంకరయ్య, వయస్సు 27. బచ్చన్నపేట, జనగామ జిల్లాకు చెందిన వారుకాగా ప్రస్తుతం పరారీలో వున్న నిందితులు బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన దండుగుల తిరుపతి, దండుగుల రాజు వున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ వివరాలను వెల్లడిస్తూ నిందితుల్లో ప్రధాన నిందితుడైన గురబోయిన అంజయ్యకు చెందిన భూములకు సంబంధించి కొద్ది రోజులుగా గోడవలు జరుగుతున్నాయి. ముఖ్యంగా సర్వే నం 174 భూములకు సంబంధించి మృతుడు ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసి మృతుడు నల్లా రామకృష్ణ తనను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు అనే అక్కసుతో మృతుడు రామకృష్ణయ్యను హత్య చేసేందుకు అంజయ్య సిద్ధపడ్డాడు. ఇందుకోసం అంజయ్య, తిరుపతిలకు గతంలో పరిచయం వుందడంతో రామకృష్ణయ్య అంతమొందిస్తే 8 లక్షలు రూపాయలు ఇస్తానని ప్రధాన నిందితుడు అంజయ్య మరో నిందితుడు తిరుపతితో ఒప్పందం చేసుకోవడంతో పాటు, అందుకు అంగీకరించిన తిరుపతి అంజయ్య నుండి 50వేల రూపాయలు అడ్వాన్సు తీసుకోవడం జరిగింది. రామకృష్ణయ్య హత్య చేసేందుకు నిందితుడు.తిరుపతి మరో ముగ్గురు నిందితులు తన దగ్గరి బంధువులైన డోలకొండ శ్రీకాంత్, శివరాత్రి బాషా, ఆలియాస్ భాస్కర్, దండుగుల రాజు సహకారాన్ని తీసుకున్నాడు. ఈ హత్యలో భాగంగా ఈ నలుగురు నిందితులు ఈ నెల 15వ తేదిన ఒక కారును తీసుకోని సాయంత్రం 5.30 నిమిషాలకు పోచన్నపేట గ్రామ శివారు ప్రాంతంలో బచ్చన్నపేట నుండి పోచన్నపేటకు వెళ్ళుతున్న మృతుడు రామకృష్ణయ్యను నిందితులు నలుగురు బలవంతంగా కారులోకి ఎక్కించుకోనిపోయి, సుమారు అదేరోజు సాయంత్రం 6.30 నిమిషాలకు చిన్నరామన్చర్ల గ్రామ శివారు ప్రాంతంలో నిందితులు మృతుడు రామకృష్ణయ్య కారు నుండి దింపి టవల్తో మృతుడి మెడను బిగించి ఊపిరి అడకుండా చేసి రామకృష్ణయ్య దారుణం హత్య చేసారు.హత్య అనంతరం నిందితులు రామకృష్ణయ్య మృతదేహాన్ని కారు డిక్కీలో పెట్టి ఓబూల్ కేశవాపూర్, పెద్దపహాడ్ మీదుగా చంపక్ హిల్స్ ప్రాంతంలోని క్వారీ నీటిగుంటలో రామకృష్ణయ్య మృతదేహాన్ని పడవేసి నిందితులు అక్కడి నుండి బచ్చన్నపేటకు చేరుకోని రామకృష్ణయ్య హత్య చేసినట్లుగా ప్రధాన నిందితుడు అంజయ్యకు సమాచారం అందించి కారును అంజయ్య ఇంటి ముందు వుంచి నిందితులు. వెళ్ళిపోయారు.ప్రధాన నిందితుడు అంజయ్య గతంలో అక్టోబర్ మాసంలో సుభద్ర అనే మహిళ ను సుపారీ గ్యాంగ్ కు రెండున్నర లక్షల రూపాయలు సుపారితో హత్య చేయించాడు. పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించడం జరిగింది. ఇందులో ప్రధాన నిందితుడు అంజయ్య.పోలీసులు అరెస్టు చేయగా అంజయ్య ఇచ్చిన సమాచారం మేరకు మిగితా ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. ఈ హత్య కేసును చేధించడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్ జోన్ డిసిపి సీతారాం, జనగామ ఏసిపి దేవేందర్ రెడ్డి, ఫోర్స్ ఏసిపి జితేందర్ రెడ్డి, నర్మెట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు, బచ్చన్నపేట ఎస్.ఐ నవీన్, టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాంబాబు, ఎస్.ఐ దేవేందర్, శరతో పాటు టాస్క్‌ఫోర్స్ ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.





## జాతీయ రహదారులు దేశ ఆర్థిక గమనాన్ని మర్చుతున్నాయి

- దేశపు చివరి గ్రామం అభివృద్ధి చేసి చూపిన ఏకైక ప్రధాని మోడీ.
- జహీరాబాద్ లో జన్ సంపర్క్ అభియాన్ లో పాల్గొన్న బిజెపి నేతలు.
- కేంద్ర మంత్రి పర్షో త్తం రూపా

**జహీరాబాద్, విశాల భారతి** భారత దేశపు సరిహద్దు గ్రామాల్లో కూడా అభివృద్ధి ఫలాలు అందేలా మోడీ గ చూశారని కేంద్ర పాడి, పశుసంవర్ధక, మత్స్య శాఖా మంత్రి పర్షోత్తం రూపాల అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 9 ఏళ్ల సేవా, సురక్ష, సుపరిపాలన సందర్భంగా జన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా ఆదివారం కేంద్ర మంత్రి పర్షోత్తం రూపాల జహీరాబాద్ పర్యటించారు. కార్యక్రమం లో భాగంగా రైల్వే స్టేషన్ ను సందర్శించారు. స్టేషన్లో ఎలా ఉన్నాయని ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప పాల్గొని మాట్లాడారు. మోడీ హయాం లో దేశం లో మౌలిక వసతులపై భారీగా నిధులు వెచ్చించారు అని సంగప్ప తెలిపారు . తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి రూ. 1.10 లక్షల కోట్లు కేంద్రం ఖర్చు పెడుతోందని ఆయన వివరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోడీ గారి 102 వ బూత్ లో మన్ కీ బాత్ ను BJYM జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ ఇంట్లో వీక్షించారు. అంతకుముందు ప్రముఖ సామాజికవేత్త అల్లాడి వీరేశం ఇంట్లో కేంద్ర మంత్రి అల్పాహారం చేశారు.

## అక్రమంగా కాజేసిన ఖాజాన ను రికవరీ చెయ్యాలి




**నిజామాబాద్ బ్యూరో- విశాలభారతి :** గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో వీసీ ప్రజాధనాన్ని ఖజేశాడాని , డబ్బుల్ని రికవరీ చేసి యూనివర్సిటీ అభివృద్ధికి వాడాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నిజామాబాద్ నగరంలో ద్వారాక నగర్ ఇఫ్టు కార్యాలయంలో పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యూనివర్సిటీ వీసీ 50 వేలు లంచం తీసుకుంటున్న సందర్భంలో ఏసీబీ అధికారులు పట్టుకోవడన్నీ స్వాగతిస్తు న్నామని,యూనివర్సిటీలో వీసీ అవినీతికి సహకరించిన వారందరి కూడా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థి సంఘాలుగా పోరాటాలతో దిగివచ్చి రైడ్ చేసినటువంటి ఏసీబీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. పాలక మండలి సమావేశలలో తీసుకున్న తీర్మానాలను పక్కాగా అమలు చేయాలని, యూనివర్సిటీలో సమస్యలు పరిష్కరించాలని, బోధనను గాడిలో పెట్టాలని, యూనివర్సిటీలో అవినీతి జరిగితే పి.డి.ఎస్.యూ సహించబోదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు మనోజ్, విజయ్,రంజిత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం'

**విశాల భారతి - తుర్కయంజాల్ :** రాష్ట్రంలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సీపీఎం పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా నాయకులు డి.కిషన్ అన్నారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ పేదలకు అదిచేశాం, ఇది చేశామంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమీలేదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నేతలు ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ఆక్షేపించారు. ఇంటింటి సర్వేలో అనేక మంది సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తేలిందన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లతో పాటు రేషన్ కార్డులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ భూమినంతా హెచ్ఎండిఏ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పనంగా ఇచ్చేసి, పేదవాడికి గజం జాగా లేకుండా చేశారన్నారు. నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19న ఎమ్మార్వో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామన్నారు. పేదలకు ఇంటి జాగాలు ఇవ్వకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండిగారి శంకర్, ఆశీర్వాదం, ఎం.సత్యనారాయణ, బి.శంకరయ్య, కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఎస్ఎఫ్ఐ నాయకులు డి.శ్రీదర్, సీఐటీయూ నాయకులు పెంటయ్య, యాదగిరి, లక్ష్మయ్య, ఎం .యాదయ్య, లింగం, సాయి, శంకరయ్య, మధు, కృష్ణ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## దళితుల ఫంక్షన్ హాల్ కొరకు 50 లక్షల నిధులు మంజూరు

**ఆర్మూర్ - విశాలభారతి :** నందిపేట్ మండలంలోని రైతుపార రం వద్ద నిర్మిస్తున్న ఎస్సీ ఫంక్షన్ హాల్ కొరకు 50 లక్షల ప్రొసీడింగ్ కాపీని పియుసి చైర్మన్ ఆర్మూర్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నిజామా బాద్ పార్టీ అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి అందించారు ఎమ్మెల్యేను ఎస్సీ ఫంక్షన్ హాల్ కమిటీ సభ్యులు అంకాపూర్ గెస్ట్ హౌస్ వద్ద కలిశారు ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ పనులు జరుగుతున్న తీరును ఎమ్మెల్యేకు వివరించారు పనులు త్వరగా జరుగుతున్న తీరును చూసి సభ్యులను అభినందించారు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా నందిపేట్ మండల దళితులందరూ తమ వెంట ఉంటామని తెలిపారు ఎమ్మెల్యేను కలిసిన వారిలో నందిపేట్ ఎస్సీ ఫంక్షన్ హాల్ కమిటీ చైర్మన్,విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెల్మల్ రాజన్న, వైస్ చైర్మన్ ఐలాపూర్ ఎర్రటి మోహన్ ,ప్రధాన కార్యదర్శి జూల రవి ,కార్యదర్శి వెల్మల్ మాజీ ఎంపీటీసీ గాదరి శ్రీధర్ ,కోశాధికారి కౌల్పుర్ ఉప సర్పంచ్ అశోక్, డైరెక్టర్లు వెల్మల్ శంకర్ ,మచ్చర్ల సాయన్న ,లక్కంపల్లి మూడ మహేందర్ ,నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## 'ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి'



**విశాల భారతి, తుర్కయంజాల్:** ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో పుస్తకాల వ్యాపారాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని, వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు డిమాండ్ చేశారు. తుర్కయంజాల్ రాగన్నగూడలోని కార్యాలయంలో నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ నియమనిబంధనలు పాటించకుండా పాఠశాలలు నడుపుతున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ పేదల విద్యార్థులకు 25శాతం రాయితీ ఇవ్వాలన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యను అమ్ముకునే సరుకు మార్చారని ఆక్షేపించారు. అలాగే అనుమతి లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. యూనిఫాం, షూస్, టై, బుక్స్, స్పోర్ట్స్ డ్రస్ తదితర మెటీరియల్ పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, అధికారులు ఫీజులు నియంత్రించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రణయ్, బి.శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు చరణ్, శివ, శ్రీకాంత్, శివ, తరంగ్, శ్రీకాంత్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## 'మల్‌రెడ్డి రంగారెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి'



**విశాల భారతి, తుర్కయంజాల్:** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి లేదని, ఆయన నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్ నాయక్ హెచ్చరించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సత్తయ్య మాట్లాడుతూ కిషన్‌రెడ్డిపై పరుష పదజాలంతో మల్‌రెడ్డి రంగారెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడటం సరికాదన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి కోసం కిషన్‌రెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారని, ఆయన అభివృద్ధి ప్రధాత అని కొనియాడారు. సొంత ఊరు తొర్రూరు దళితులనే రంగారెడ్డి వంచించారని, రాజీవ్ స్వగృహకు రూ.2.50లక్షలకు భూములను విక్రయించి దళితులకు కేవలం రూ.లక్ష ఇచ్చిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. తొర్రూరు, మునగనూరు, యంజాల్, మన్నెగూడ దళితులకు కిషన్‌రెడ్డి ఎంతో మేలు చేశారని, హెచ్ఎండీఏకు భూములను అభివృద్ధి చేయడం వల్ల దళితులకు రూ.కోట్లలో ఆదాయం సమకూరిందన్నారు.

**కౌన్సిలర్లతో మీటింగ్ పెట్టే అర్హత మీకెక్కడిది?'**

తుర్కయంజాల్ మున్సిపల్ పాలకవర్గంపై మల్‌రెడ్డి రంగారెడ్డి ఎలాంటి అర్హత లేదని, నలుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి, అభివృద్ధిపై చర్చకు రావాలని సవాళ్లు విసరడం హాస్యాస్పదంగా ఉందని కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశంలో పాల్గొనాలంటే ప్రొటోకాల్‌లో ఎమ్మెల్యే, ఎంపీ ఉంటారన్నారు. చైర్ పర్సన్, మెజార్టీ కాంగ్రెస్ కౌన్సిలర్లు లేకుండానే మల్‌రెడ్డి రంగారెడ్డి మీటింగ్ పెట్టి అభివృద్ధి జరగలేని ఎమ్మెల్యేపై దుమ్మెత్తిపోయడం సరికాదన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీని కాంగ్రెస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు అభివృద్ధి చేసి ఉంటే... ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు వివరించాల్సి ఉండేదన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి రూ.257 కోట్లతో అభివృద్ధి చేశారన్నారు. మిషన్ భగీరథ కింద రూ.96కోట్లు కేవలం యంజాల్ మున్సిపాలిటీకే కేటాయించడం గర్వకారణమన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి ఊరికి డబుల్ రోడ్డు వేయించారని, ఐదు చోట్ల బ్రిడ్జిలు నిర్మిస్తున్నారని చెప్పారు. వారం రోజుల్లో రూ.16 కోట్ల వ్యయంతో నాదర్‌గుల్‌యంజాల్ రోడ్డు విస్తరణ పనులు మొదలు కానున్నాయన్నారు. కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి ఇప్పటివరకు తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చిల్లిగవ్వ ఇవ్వలేదన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, తేదీ, సమయం చెబితే లెక్కలతో సహా వివరిస్తామన్నారు. కాంగ్రెస్ నేతలు చేసే కుటిల రాజకీయాలు ప్రజలు చూస్తున్నారన్నారు. సంక్షేమ ప్రభుత్వంగా పేరొందిన కేసీఆర్ సర్కారే మళ్లీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యంరెడ్డి, కౌన్సిలర్లు స్వాతి, సంగీత మోహన్‌గుప్తా, పుల్లగుర్రం కీర్తనావిజయానంద్‌రెడ్డి, సిద్దాల జ్యోతి, గుండా భాగ్యమ్మధన్‌రాజ్, బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు జొన్నాడ సుదర్శన్‌రెడ్డి, నాయకులు తావుల శ్రీనాథ్, వినోద్ గౌడ్, శ్రీకాంత్‌చారి, మల్లెల ఉపేందర్, బొడ్డు శ్రీను, మేతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ ధరఖాస్తు గడువు పొడిగించాలి మేడి హరికృష్ణ



**చిట్యాల విశాలభారతి**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి వృత్తిదారుల ఆన్ లైన్ ధరఖాస్తు గడువుని పొడగించాలని జిల్లా యువజన సంఘల సమఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ ఆదివారం రోజు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ధరఖాస్తుదారులకు కుల ఆధాయ సర్టిఫికెట్ల జారీలో మండల తహసీల్దార్ కార్యాలయాల్లో జాప్యం జరుగుతున్నందున ప్రభుత్వం వెంటనే ఆన్ లైన్ ధరఖస్తు గడువును పొడగించాలని కోరారు.

## 'ప్రజా సంఘాల నాయకులను భేషరతుగా విడిచిపెట్టాలి'

**విశాలభారతి - రంగారెడ్డి :** జానెడు జాగా కోసం ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసి పోరాడుతున్న పేదలపై అక్రమంగా కేసులు బనాయించి, జైలుకు పంపడం శోచనీయమని, ప్రజా సంఘాల నాయకులను, మహిళలను బేషరతుగా విడుదల చేయాలని కుల వివక్ష పోరాట సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.సామేల్, కార్యదర్శి ఎం.ప్రకాశ్‌కారత్ డిమాండ్ చేశారు. సాహెబ్ నగర్‌లోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 71/1లో ఇళ్ల స్థలాల కోసం గత కొంతకాలంగా ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నారన్నారు. శనివారం అర్ధరాత్రి పేదల ఇళ్లపై దాడి చేసి, మహిళలని కూడా చూడకుండా ఇష్టానుసారంగా లాఠీచార్జి చేశారన్నారు. 19మంది పేదలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం అన్యాయమన్నారు. వీరిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్‌లతో ఉద్యమాన్ని ఆపలేరని, రాబోయే రోజుల్లో మరిన్ని భూపోరాటాలు చేస్తామన్నారు.



## ఐఐటి ఫలితాల్లో చెన్ను రాకేష్ రెడ్డి కి ఆల్ ఇండియా 14 వ ర్యాంక్

**కోదాడ - విశాలభారతి :** ఐఐటీ జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో ఎస్ఆర్ఎం పాఠశాల పూర్వ విద్యార్థి చెన్ను రాకేష్ రెడ్డికి ఈడబ్ల్యూఎస్ కోటాలో ఆల్ ఇండియా 14వ ర్యాంకు సాధించాగా ఓపెన్ క్యాటగిరిలో 225వ ర్యాంకు సాధించాడు. రాకేష్ రెడ్డి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు కోదాడ ఎస్ఆర్ఎం పాఠశాలలో ఐఐటి ఫౌండేషన్ లో చదివినారు. ఎస్ఆర్ఎం పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి ఆలిండియాలో తమ పాఠశాల విద్యార్థి అత్యుత్తమ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువా పూల బొకేతో విద్యార్థి రాకేష్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలి



**నిజామాబాద్ బ్యూరో- విశాలభారతి :** కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసు కొచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో మండలా కాంగ్రెస్ కార్య కర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి ఆదరణ పెరు గుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని, సీఎం కేసీఆర్ నేతిత్వంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అందరూ కమిషన్ల పేరుతో ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. 2024 ఎన్నికల్లో కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిన రీతిలోనే తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీని అన్నారు. 2024 లో అధికారమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు అలుపెరుగని కృషి చేయాలి అన్నారు. అంతకు ముందు వివిధ గ్రామాల నుంచి స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు రూరల్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నల్లవెల్లి స్టేషన్ తాండ, మేగ్య నాయక్ తండా, కేకే తాండ, వెంగల్ పాడు గ్రామానికి సంబంధించిన టిఆర్ఎస్ కార్యకర్తలు భూపతి రెడ్డి సమక్షంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కన్ను వేసుకున్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ బిన్ హందన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేశ్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,కిసాన్ కేత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ కిసాన్ ఖేత్ మండల అధ్యక్షుడు గంగాధర్, డిసిసి డెలిగేట్ వెంకటరెడ్డి, డిసిసి డెలిగేట్ సుధాకర్,బ్లాక్ కాంగ్రెస్ సంతోష్ రెడ్డి ,సురేందర్ రెడ్డి, లారీ గంగారెడ్డి, దండ్ల రాజన్న, ఎంపీ గంగన్న బైరయ్య, కరుణాకర్, జమీల్ పాషా, గంగామణి, బాబురావు, శ్రీనివాస్ ,అంబర్ సింగ్ ,రాయ సింగ్, బద్దం రెడ్డి, గంగ నరసయ్య, వసంతరావు, నారాయణ, సాయందర్, సంశుద్దీన్ ,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**కోదాడ - విశాలభారతి :** మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం చిలుకూరు మండల కేంద్రంలో 7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మన ఊరుమన బడి మొదటి విడత పాఠశాలను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు అని తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు మన ఊరు మన బడి పథకంతో ఈ ఏడాది నుండి ఇంగ్లీష్ మీడియాం విద్యతో పాటు మౌలిక సదుపాయాలు అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, విద్యుత్తు మూత్రశాలలు, మరుగుదొడ్లు, కిచేన్ షెడ్లు, డైనింగ్ హాల్లు, ప్రహరీ గోడలు, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు కోసం లక్షల రూపాయల బడ్జెట్ను పాఠశాల విద్యా కమిటీ ఖాతాల్లో జమ చేసింది అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యతో పాటు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం వారానికి మూడు కోడి గుడ్లు ఉచితంగా పుస్తకాలు దుస్తులు అందజేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, ఎంపీడీవో ఈదయ్య, మాజీ ఎంపీపీ బజ్జూరు వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి నాయకులు అనంత సైదయ్య, ఎంపిటిసి బెల్లంకొండ రమణ నాగయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా, గ్రామ పాలకవర్గ సభ్యులు, నాయకులు గన్న అశోక్, శోభన్, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ యూనివర్సిటీలు సంబరాలు

**నిజామాబాద్ బ్యూరో - విశాలభారతి :** వేయి గొడ్లను తిన్నాబంధువు ఒక గాలి వానకు సచ్చినట్లు, శిశు పాలుడు చేసిన 101వ తప్పుకు విష్ణుమూర్తి చేతిలో తల వేర నట్టు. పాపం పండే రోజులు దగ్గర పడ్డప్పుడు, ప్రతి ఒక్క వ్యక్తికి ఒక సమయం అంటూ వస్తుందని తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డి. రవీందర్ గుప్తా తో నిరూపణ అయింది. ఆదివారం యూనివర్సిటీ విద్యార్థులు, ఔట్సోర్సింగ్ సిబ్బంది, ఫ్యాకల్టీ సిబ్బంది, వాచ్మెన్ నుంచి మొదలుకొని, బోధనేతర సిబ్బంది వరకు అందరూ ఆనందంలో మునిగి తేలేరు .తమను ఎన్నో విధాలుగాబందులకు, కష్టాలు పెట్టిన తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డి.రవీందర్ గుప్తా పీడ విరగడ అయ్యిందటూ స్వీట్లు పంచుకుని టపాకాయలు కాల్చారు. ఔట్సోర్సింగ్ సిబ్బందికి సరైన సమయంలో జీతాలు ఇవ్వకపోవడం, వారిని అనేక రకాలుగా ఇబ్బందుల గురి చేయడం, తో పాటు తెలంగాణ యూనివర్సిటీ ప్రతిష్టను గంగలో కల్పి చివరికి చంచల్ గూడా జైల్లో చిప్పకూడు తింటున్నడు. విసి రవీందర్ గుప్తా. ఉన్న అనతికాలం లోనే ఆరుగురు రిజిస్ట్రార్లు మార్చే గనత రవీందర్ గుప్తాది. చివరికి ఏసీబీ పన్నిన పన్నాగంలో ఈజీగా బొక్క బోర్లపడ్డారు తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీసీ రవీందర్ గుప్తా.

## కబ్జాలకు గురవుతున్న చెరువులు, కుంటలను కాపాడాలి'



**విశాల భారతి, ఇబ్రహీంపట్నం:** పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని ఊర చెరువు, తట్టిఖానా చెరువులు కబ్జాకు గురవుతున్నా తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ ఆరోపించారు. నిరుపేదలు ఇల్లు లేక 60 గజాల భూమిలో గుడిసెలు వేసుకుంటే లాఠీచార్జీలు చేసి తొలగించే అధికారులు, ఇంత పెద్ద ఎత్తున చెరువులు కబ్జాకు గురవుతుంటే ఏమి చేస్తున్నారని నర్సింహ ప్రశ్నించారు. చెరువులు, కుంటలను వెంటనే శాటిలైట్ ద్వారా సర్వే నిర్వహించి ఎఫ్టీఎల్ నిర్ధారించి హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాము నిర్వహించిన ఇంటింటి సర్వేలో పేదలు ఇళ్ల స్థలాల కోసం, ఉపాధి హామీ పెండింగ్ బిల్లుల కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు తేలిందన్నారు. అలాగే బీసీలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష స్కీమ్ కొంత మందికే వర్తిస్తుందని, మత్స్యకారులకు, గొర్ల కాపరులకు, కల్లు గీత కార్మికులను కూడా ఈ పథకంలో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం అబ్దుల్లాపూర్ మెట్ మండల గౌరవ అధ్యక్షులు జాల సురయ్య, మండల అధ్యక్షులు పొన్నాల శంకర్, ప్రజ సంఘాల నాయకులు సర్వయ్య, సుధాకర్, జాల మహేష్, జల బానుచందర్ ,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.







## మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం నియోజకవర్గంకే ఆదర్శం

**- ఓజో ఫౌండేషన్ ఛైర్మన్ పిల్లుట్ల రఘు**

**హుజూర్ నగర్ - విశాలభారతి :** పాలకిడు మండల కేంద్రములో గౌడ, రజక సోదరుల కోరిక మేరకు మండల కేంద్రంలో విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రకెక్కిన వీరుడి గురించి చరిత్రకారులు చెప్పని యోధుడు తెల్లోడిమీద తిరుగుబాటు చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులకు చరిత్రలో స్థానం దక్కడం సంతోషించదగిన విషయని అన్నారు. తెల్లోడు మన దేశంపై కన్నేయడం కంటే ముందే సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను, భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన ధీరుడిగా చరిత్ర కెక్కిన ఒక బహుజన వీరుడిగాథ గురించి ఎంత మందికి తెలుసు అంటే మాత్రం ఆలోచించాల్సిన విషయమే. అందుకు కారణం చరిత్రలోని కీలక ఘట్టాలను రాసిన చరిత్రకారులు ఆ యోధుడిని మాత్రం కావాలనే విస్మరించారనే వాదన ఉంది అని అన్నారు. ఆ వీరుడు ఇంకెవరో కాదు బహుజనులకే రాజ్యాధికారం దక్కాలని 17వ శతాబ్దంలోనే గొంతెత్తి నినదించడమే కాదు పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రఘు కొనియాడారు. చిట్యాల(చాకలి) ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి ఐలమ్మ అని అన్నారు. సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ విగ్రహాలను పాలకీడు మండల కేంద్రానికి అందించడంతో జనసంద్రోహం మధ్య హుజూర్ నగర్ నియోజకవర్గం కాబోయే ఎమ్మెల్యే పిల్లుట్ల రఘు విగ్రహాలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మండల కేంద్రంలో ఇంత పెద్ద ప్రోగ్రాం చేయడం చాలా సంతోషంగా ఉందని గౌడ, రజక కులస్తులందరూ కలిసి ఒకటిగా వచ్చి ఇంత పెద్ద ప్రోగ్రాం సక్సెస్ చేయడం విగ్రహాల ఏర్పాటుకు దిమ్మ కట్టడానికి సహకరించిన పాలకీడు సర్పంచ్ బైరెడ్డి జితేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. కమిటి సభ్యులకు ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాలకీడు మండలానికి ఎలాంటి సహకారం ఐనా చెయ్యడానికి తను సిద్ధం అని దేవాలయంకి నా వంతు సహకారం ఉంటాదని రాబోయే రోజుల్లో ఒక్క అవకాశం ఇచ్చి చూడండి పార్టీలకతీతంగా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అండగా ఉంటా అని హామీ ఇచ్చారు.

## నీటి సమస్యను పరిష్కరించండి



**నూతనకల్ - విశాలభారతి :** నూతనకల్ మండల లోని చిల్పకుంట్ల గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించడం కోసం ఒక ప్రత్యేకమైన మోటర్ ఏర్పాటు చేసినప్పటికీ దాన్ని ఎనిమిది గంటలు మాత్రమే నడుపుతూ గ్రామానికి నీటి అందిస్తున్నారు. కానీ ఆ నీరు సరిపోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున నాలుగు గంటలు పెంచి నీటి సమస్యను తీర్చవలసిందిగా గ్రామస్తులు తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మున్న అశోక్ , పెద్దింటి రంగారెడ్డి, శంకర్ రెడ్డి ,సైదులు ,లింగయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మునగాల - విశాల-భారతి :** మండల పరిధిలోని తీమ్మారెడ్డిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ చెందిన సుమారు 20 కుటుంబాలు స్థానిక సర్పంచ్ బుసిపల్లి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 100 మంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలను మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, ఐయస్టీయుసి కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంటు సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వంలో పని చేయుటకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుల పని చేయాలని కోరారు. రానున్న సాధారణ ఎన్నికలలో కోదాడ, హుజుర్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమాని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఖాయమాని అన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు యర్రం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అమరబోయిన మట్టయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనేపల్లి వీరబాబు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి హరిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శామ్ సుందర్ రెడ్డి, వీరాఘవరెడ్డి, వార్డు సభ్యులు అరుణ, పార్టీలో చేరిన వాలు వీరాస్వామి నవీన్,ఎర్రయ్య, రాజేష్, నాగరాజు, సైదిరెడ్డి, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం విగ్రహాన్ని ఆవిష్కరించిన పాయం




**గుండాల - విశాలభారతి :** గుండాల మండలం శెట్టిపల్లి గ్రామంలో పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ వేడుకలో పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కొమరం భీమ్ ఆశయాలను సాధిద్దాం అన్నారు. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ముందుకు వెళ్లాలని ఆదివాసులు అన్ని రంగాలలో రాణించి ముందంజలో ఉండాలని గ్రామాలలో యువతను చరిత్ర పట్టకుంట మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల అధిరోహించలని తెలిపారు. అప్పుడే కొమరం భీమ్ ఆశయాలు సాధించగలుగుతామని ఆయన అన్నారు.

నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీమ్ అని ఆయన అన్నారు అడవిని జీవనోపాధిగా చేసుకున్న కొమరం భీం నిజాంలను ఎదిరించాడని ఆయన తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశాడన్నారు పశువుల కాపరులపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడనే జంగల్ జమీన్ అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందడని ఆయన కొనియాడారు. కొమరం భీమ్ ఆదివాసి ఆత్మ గౌరవ ప్రతీక అని అన్నారు. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా, సంతాల్లు, తిరుగుబాటు చేశారన్నారు ఆదివాసీల క్షేమం కోసం చివరి వరకు పోరాడని గొప్ప యోధుడని ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య,ఆదివాసి రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పూనెం శీను, జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలు సర్పంచులు ఉప సర్పంచ్ లు ఆదివాసి నాయకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఎస్పీ మునగాల మండల అధ్యక్షుడిగా అనంతు శ్రీనివాస్ గౌడ్ నియామకం

**మునగాల - విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ కలకోవ గ్రామ శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి బీఎస్పీ లో చేరిన అనంతు శ్రీనివాస్ గౌడ్ ను బహుజన్ సమాజ్ పార్టీ మునగాల మండల అధ్యక్షులుగా నియమించడం జరిగిందని బీఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ పిలుట్ల శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గం లో బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ స్థాయిలో రోజు రోజుకు బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరగాలి అంటే కేవలం బీఎస్పీ తోనే సాధ్యమవుతుందన్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అనంతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బిసి, ఎస్సి, ఎస్టి కులాల ప్రజలను కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే వాడుకొని వదిలేస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ బిసి, ఎస్సి,ఎస్టి లను నాయకులగా తయారుచేస్తుందని ఆయన అన్నారు. బహుజన నాయకుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ బీఎస్పీలో చేరాలని ఆయన కోరారు. మండల అధ్యక్షులుగా నియమించిన కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ పిలుట్ల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మండే ఎండలు



**భద్రాద్రి కొత్తగూడెం - విశాలభారతి :** జూన్ 18 వచ్చినా ఇంకా సమ్మర్ గండం వీడిపోవడం లేదు. ఎండలు మండిపోతున్నాయి. స్కూళ్ల కెళ్లే పిల్లల మీద వేసవి ప్రభావం తీవ్రంగా ఉంటోంది. బడికెళ్లడమా వద్దా అనే సంశయంతోనే రోజులు గడిచిపోతున్నాయి.ఇప్పటికే కొన్ని ప్రైవేట్ స్కూల్స్ ఇంకా ప్రారంభించలేదు. రుతుపవనాలు రాష్ట్రంలోకి వచ్చాయి అనే వార్త వినగానే.. హమ్మయ్య ఇక ఎండలు నుంచి రిలీఫ్ వస్తుందని భావించాం. కానీ సీన్ రివర్స్. బిపర్ జోయ్ తుఫాన్ కారణంగా రుతుపవనాల వాన జాడే కనిపించడం లేదు. స్కూళ్లకు వెళ్తున్న పిల్లలు వేడి, ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. విద్యాశాఖ అధికారులు కూడా.. స్కూల్స్ సెలవుల విషయంలో ఆలోచిస్తున్నారు.

జూన్ చివరివారంలో పడుతున్నా సమ్మర్ గండం వీడిపోవడం లేదు. మిగతా వాళ్లసంగతేమో గాని స్కూళ్లకెళ్లే పిల్లల మీద వేసవి ప్రభావం తీవ్రంగా ఉంటోంది. బడికెళ్లడమా వద్దా అనే సంశయంతోనే రోజులు గడిచిపోతున్నాయి. పేరెంట్స్ పిల్లల ఆరోగ్యమా, చదువులా అనే డైలమాతోనే తల్లడిల్లిపోతున్నారు. మండేసూర్యుడు నడినెత్తిన నాట్యమాడేస్తున్నాడు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘోరమైన పరిస్థితి. ముఖ్యంగా గ్రీష్మతాపంతో తల్లడిల్లిపోతోంది తెలంగాణా. రామగుండంలో నిన్న 44 డిగ్రీల టెంపరేచర్ నమోదైందంటే తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎండలకు భయపడి పిల్లల రాక తగ్గిపోవడంతో స్కూళ్లలో హాజరు శాతం దారుణంగా పడిపోతోంది.

జిల్లాలో ప్రభుత్వ స్కూళ్లలో రెండుపూట్లా బడి నడుస్తోంది. కానీ 60 శాతానికి మించి విద్యార్థుల్లేరు. కేవలం టీచర్లు మాత్రమే కనిపిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లలోనూ అదే పరిస్థితి. ఒంటిపూట బడి పెట్టినా స్టూడెంట్స్కి తిప్పలు తప్పడం లేదు. జూన్లో ఎండలు తగ్గి వాతావరణం చల్లబడి;ఉత్సాహంగా స్కూళ్లకెళ్లాల్సిన పిల్లల్లో నిరుత్సాహాన్ని నింపుతోంది గ్రీష్మతాపం. అటు;ప్రైమరీ స్కూల్స్కి పిల్లల్ని పంపడం దాదాపుగా ఆపేశారు పేరెంట్స్.

**దారుణంగా ఎండలు..**

జూన్ మూడో వారం వచ్చేసింది. ఈపాటికే వర్షాలు దంచికొట్టాలి. కానీ, ఎర్రటి ఎండలు మాత్రం మే నెలను తలపిస్తున్నాయి. పైగా అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్జోయ్ తుపాను.. రుతుపవనాలపై పడింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు గరిష్టంగానే కొనసాగుతుండగా.. వర్షాలు ఇంకా ఆలస్యంగా కురవొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**చదువుల కంటే పిల్లల ఆరోగ్యమే ముఖ్యం**

ఈ లోపు ఆంధ్రప్రదేశ్లోని 478 మండలాల్లో అలర్ట్ జారీ చేసింది. మరో 23 రోజుల పాటు కోస్తాంధ్రలో వడగాల్పులు కొనసాగుతాయని తెలిపింది. పిల్లలు వడదెబ్బకు గురవుతారని బెంబేలెత్తిపోతున్నారు పేరెంట్స్. చదువుల కంటే తమ పిల్లల ఆరోగ్యమే ముఖ్యమంటూ బడిబాటకు విరామం కోరుతున్నారు. ఏపీలో ఒంటిపూట బడులు ముగిసిపోయాయి.

ఎండ తీవ్రత తగ్గేదాకా సెలవులు ప్రకటించాలని కోరుతున్నాయి పేరెంట్స్ అసోసియేషన్లు. విద్యార్థి సంఘాలు కూడా పేరెంట్స్ ఆందోళనకు సపోర్ట్గా నిలబడుతున్నాయి. మరి ప్రభుత్వం సెలవులు ఇస్తుందా..? లేదా ఒంటి పూట బడులు కొనసాగిస్తుందా అన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. అలాగే తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు కూడా సెలవులు ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్టు ఉన్నారు.

**పిల్లలను స్కూల్ కు పంపిస్తే..**

వైద్య నిపుణులు కూడా విపరీతమైన ఎండల్లో పిల్లలను స్కూల్ కు పంపిస్తే డీ హైడ్రేషన్, వడదెబ్బలకు గురై అనారోగ్యాల భారిన పడతారని సూచిస్తున్నారు. ఎండలు కాస్త తగ్గాకే స్కూల్స్ ఓపెన్ చేస్తే బాగుంటుందని వైద్య, విద్యారంగానికి చెందిన నిపుణులు సూచనలు చేస్తున్నారు. మరి ఈ విషయం పై ఇరు తెలుగు రాష్ట్రప్రభుత్వాలు ఏవిధమైన నిర్ణయం తీసుకుంటాయో వేచి చూడాల్సిందే.

## కేసీఆర్ వచ్చాకా రాజకీయాలు
# కార్పోరేట్ అయ్యాయి

**విశాలభారతి స్టేట్ బ్యూరో** సీఎం కేసీఆర్పై తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ వచ్చాకా రాజకీయాలు కార్పోరేట్గా మారాయన్నారు. నిరంకుశ పాలనను ప్రజల మీద రుద్దుతున్నారని.. అధికారాన్ని, డబ్బును ఉపయోగిస్తున్నారని కోదండరామ్ ఆరోపించారు. తెలంగాణ జన సమితి వుంటుందని.. కేసీఆర్కు వ్యతిరేకంగా అన్ని శక్తులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కేసీఆర్ తన అధికారాన్ని ఆస్తులను పెంచుకోవడం కోసం ఉపయోగించుకుంటున్నారని కోదండరాం ఆరోపించారు. ఈ నెల 21 నుంచి యాత్ర చేస్తున్నానని.. తెలంగాణ పరిరక్షణ సదస్సులు నిర్వహిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమంలో తనతో పాటు కలిసి వచ్చిన అందరినీ ఏకం చేస్తామని కోదండరామ్ వెల్లడించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో దోపిడీకి గురికాని ఊరే లేదన్నారు. పంట నష్టపోయిన వారికి రూ.10 వేలు వెంటనే విడుదల చేయాలని , ధరణి పోర్టల్లో లోపాలను సరిదిద్దాలని కోదండరామ్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. కొట్లాడటమే మా అజెండా అని కోదండరామ్ స్పష్టం చేశారు. దిక్కులు చూడటం మానేసి.. మా పని మేం చేసుకుంటామని, ఆ తర్వాతే పొత్తులు అంటూ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా, వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీతోనైనా కలిసి పనిచేసేందుకు తాము సిద్ధంగా వున్నామని ఇటీవల కోదండరాం వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.





## అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి

**మోతె - విశాలభారతి :** మోతె మండల పరిధిలోని మమిళ్ళగుడెం గ్రామ సర్పంచ్ వ్యవసాయ క్షేత్రంలో చెరువు కుంటలో పడి మృతి చెందిన మహిళ వివరాల్లోకి వెళ్ళగా గుండెపంగు మౌనిక భర్త నాగరాజు వయస్సు 28 వృత్తి కులీ నివాసం కోదాడ టౌన్, వారికి ముగ్గురు పిల్లలు మృతురాలు తన భర్తతో మనస్పార్ధాల కారణంగా విడిపోయారు. గత సంవత్సరం నుండి తన తల్లి ఇంటి వద్ద కేశవపురం గ్రామంలో ఉంటున్నారని సమాచారం. సుమారుగా రెండు నెలల క్రితం తన రెండవ కుమారుడు నవీన్ తో కలిసి హైదరాబాదులో ఉంటున్నట్లు స్థానికులు చెప్పారు. మృతురాలు మౌనిక గత రెండు రోజుల క్రితం తుమ్మలపల్లి గ్రామంలోని దేవుడమ్మ వద్దకు వచ్చినట్లు స్థానికులు పోలీసులకు తెలియపరిచారు. మృతురాలు భర్త అయినా నాగరాజుకు పోలీసులు విషయం తెలియపరిచారు.




## సింగరాజుపల్లి మంచినీళ్ల పండుగ

**దేవరుప్పుల - విశాలభారతి :** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సింగరాజు పల్లి గ్రామపంచాయతీలో తెలంగాణ మంచినీళ్ల పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో సురేష్ కుమార్ విచ్చేసి గ్రామం లోని వీధి వీధిన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి మంచినీళ్ళ నల్లాను నిర్మించి ఆడపడుచులకు అలుపెరుగని సంతోషాన్ని మిగిల్చిన మన కెసిఆర్ దయాకర్ రావు గార్లకు ఎంతో రుణపడి ఉంటాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంపత్ కుమార్ ఉప సర్పంచ్ కొండ చిన్న బుచ్చిరెడ్డి వార్డు మెంబర్స్ జటంకి వీరయ్య గర్దాస్ రాములు అధికం ఎల్లమ్మ కొండ సరిత కొంగరి రాములు రాపాక నర్సమ్మ చింతల రేణుక మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు నోముల వీరన్న అంగన్వాడి ఉపాధ్యాయులు కొమ్ము మంగ మేకపోతుల రేణుక చింతల శ్రీలత సిఏలు దాసగాని మహేశ్వరి మేడ స్వామి ఆశాలు మాధవి రాపాక శారద కారోబార్ సోమరాజు గ్రామపంచాయతీ సిబ్బంది ఉప్పలయ్య యాదగిరి సైదమ్మ రాజు మరియు గ్రామ ప్రజలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## మోకాళ్లపై నడిచి మొక్కు తీర్చుకున్న భక్తుడు

**పాలకుర్తి - విశాలభారతి :** పాలకుర్తి కోరుకున్న కోరిక నెరవేరడంతో ఓ భక్తుడు ఆదివారం పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం గుట్టపైకి 351 మెట్లు మోకాళ్లపై ఎక్కి దర్శనం చేసుకున్నాడు.మహబూబాద్ జిల్లా తొర్రూరు మండలం హరిపిరాల గ్రామానికి చెందిన ఎల్లంకి సాయికుమార్ మాట్లాడుతూ తనకు అనుకున్న కోరిక నెరవేరితే పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామిఆలయం గుట్టపైకి మోకాళ్లపై నడుచుకుంటూ వచ్చి దర్శించుకుంటానని గతంలోమొక్కుకున్నానని, అనుకున్న ప్రకారం మోకాళ్లపై గుట్ట మెట్లు ఎక్కి ఈరోజు మొక్కులు తీర్చుకున్నానని తెలిపారు.

## పొంగిలేటి వెంటే నా ప్రయాణం

**మహబూబాబాద్ - విశాల భారతి :** తెలంగాణలో మాజీ ఎంపీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వెంటే నా ప్రయాణమని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ ప్రభాస్ నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో భారీ చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో చేరనున్నాడనే విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిర్కరించిన తర్వాత ఆయనకు రాష్ట్రంలోని మిగతా ప్రధాన పార్టీల నుంచి ఆహ్వానాలు లభించాయి. అయితే ఇప్పుడు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలపై తన ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ నెలాఖరులో ఖమ్మంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంతో బీఆర్ఎస్ తో యుద్ధం ప్రకటిస్తానని ఇప్పటికే పొంగులేటి ఓ స్టేట్‌మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎట్టిపరిస్థితుల్లోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ గేటు కూడా తాకనీయబోనని సవాల్ విసిరారు. అందరూ భాగంగా ఈనెల ఆఖరిలో డోర్నకల్ నియోజకవర్గం లోని తన అనుచరులతో భారీగా చేరికలు ఉంటాయని బానోత్ ప్రభాస్ నాయక్ తెలిపారు.



# ముఖం చాటేసిన వర్షాలు

- ఋుతుపవనాలు వారం రోజులు వెనక్కి.
- అన్నదాతల్లో ఆందోళన.
- దీనస్థితిలో రైతన్నలు.



**నిజామాబాద్ బ్యూరో- విశాలభారతి :** వర్షాకాలం అయినప్పటికీ రుతుపవనాల ఆగమనం ఆలస్యం కారణంగా వర్షాలు మొహాన్ని చాటేశాయి. దీంతో రైతన్నలో ఆందోళన మొదలైంది. వర్షాలు కురిస్తే అన్ని రంగాలు సక్రమంగా నడిచి లాభాల బాట పడతాయి. అనే విషయం జగమెరిగిన సత్యమే..వాతావరణ శాఖ ప్రస్తుతం సమాచారం మేరకు కేరళ కే ఋుతుపవనాలు ఇంకా పేర్కొంటున్నారు. ఇప్పటికే రబీ సీజన్ ముగిసి ఖరీఫ్ సీజన్ ఆరంభమైంది. దీంతో అన్నదాత లంతా ఆకాశం వైపు మొహం పెట్టి వర్షాలు ఎప్పుడు కురుస్తాయో అని ఎదురు చూస్తున్నారు. ఒకటి రెండు వర్షాలు కురిస్తే ప్రస్తుత ఖరీఫ్ పంటపై ఆశ పెరిగి వర్షాలు సమృద్ధిగా పడతాయని అంచు నాకు వస్తారు. అదేవిధంగా బోరు ఆధారిత వ్యవసాయ భూములు రైతులు ఇప్పటికే నారుమలను సిద్ధం చేసి ఉంచారు. ఇంకా వారం పది రోజులు అయితే నాట్లు సైతం ప్రారంభమై ఖరీఫ్ సీజన్ ఊపు అందుకుంటుంది. జూన్ 18 తారీకు ముగిసిన ఎండ వేడి మాత్రం అలానే ఉంది. ఎండ వేడిమికి ఉక్కపోతకు తట్టుకోలేక సామాన్య ప్రజలు, చిరు వ్యాపారస్తులు, పిల్లలు జంకుతున్నారు. ఒకటి, రెండు వర్షాలు పడితే వాతావరణం చల్లబడి వ్యవసాయ పనులు ప్రారంభమవుతాయని అన్నదాతలు ఎదురుచూ స్తున్నారు. మరో వారం రోజులపాటు ఎండ వేడిమీ ఇలానే ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతు న్నాయి. ఇది ఇలా ఉండగా వాతావరణ శాఖ అంచనాల మేరకు వ్యవసాయ శాఖ అన్నదాతలకు కావాల్సిన విత్తనాలను, ఎరువులను, పేసిసైడ్ అందుబాటులో ఉంచినట్టు వ్యవసాయపరంగా రైతులకు అవగాహన కూడా కల్పించినట్లు అధికారులు పేర్కొంటున్నరు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వర్షాలు ఆలస్యమైనప్పటికిని, బోరు బావుల ఆధారిత వ్యవసాయ భూముల్లో సోదరులు నారు మడులను చదివిన చేసి వరి నాట్లు వేయడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులందరూ సన్న రకదానాన్ని ఉంచుకొని వాటినే నారుమడులను తయారు చేసుకుంటున్నారు. ఈ ఎండలు ఇలాగే కొనసాగితే, రైతులు ఇంకా భయాందోళన పెరిగి, కేవలం వర్ష ఆధారిత వ్యవసాయ దారులు భయబ్రాంతులకు లోనవుతు న్నారు. ఇది ఇలా ఉండగా వరి తర్వాత మొక్కజొన్న మినుము, పెసర,కంది రైతులు ప్రాముఖ్యతని ఇస్తారు. వర్షాలు పడకుంటే ఆరుతడి పంటలు కూడా పండించడం కష్టతరమవుతుంది. వర్షాలు కురిసే ని రైతుకు అన్న వ్యాపారవేత్తలకు అన్ని విధాల ఆదాయ వనరు చేకూరుతాయి. లేదంటే వ్యవసాయ దారులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. బోరు బావులు ఆధారిత భూముల్లో రైతన్నలు ఇప్పటికే నారు మడులను చదును చేసి వారం రోజుల్లో నాట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. జూన్ మాసం మూసేసరికి వర్షాలు కురుస్తాయా? రైతన్నలు జూలై మాసంలో కూడా వర్షాల కోసం ఎదురుచూడాల్సి వస్తుందా అనే విషయంపై ఎదురు చూడాల్సిందే.

## సింగరేణిలో కార్మిక సంఘ ఎన్నికలు నిర్వహించాలి

**మణుగూరు - విశాలభారతి:** కెసిఆర్ ప్రేమ, అభిమానం నడుమ టిబిజికెయస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేక చొరవ ద్వారా సింగరేణి కార్మిక వర్గానికి ఏ సంఘాలు, ప్రభుత్వాలు చేయని అనేక సంక్షేమ, అభివృద్ధి, నూతన హక్కులు సాధించి పెట్టడం జరిగిందని రానున్న రోజుల్లో ఆ ఫలాలే టి బి జి కె యస్ గెలుపుకు ప్రతిబింబంగా నిలుస్తాయని మణుగూరు టి బి జి కె యస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర రావు అన్నారు. ఆదివారం కొత్తగూడెం ఏరియా ఇల్లందు గెస్ట్ హౌస్ లో జరిగిన సెంట్రల్ కమిటీ సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు బి వెంకట్రావు , ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య పాల్గొనగా 11 ఏరియాల నుంచి ఆయా ఏరియాల ఉపాధ్యక్షులు, సెంట్రల్ కమిటీ సభ్యులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా కార్మిక వర్గానికి టి బి జి కె యస్ ఏనలేని సేవలు అందిస్తుందని ప్రతి కార్మికుడి అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి అందుబాటులో ఉంటూ అనునిత్యం వారికి నిస్వార్ధంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్మికుడికి అవసరమైన అనేక ప్రయోజనాలు పదోన్నతుల సాధనలో టి బి జి కె యస్ పాత్ర, మరువలేనిదని తెలిపారు. ఏరియాలో కార్మిక వర్గానికి వారి కుటుంబ సభ్యులకు ఉపయోగపడే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కూడా యాజమాన్యంతో మాట్లాడి విజయవంతం చేశామని తెలిపారు. టి బి జి కె యస్ ఒక బలమైన శక్తిగా ఎదిగి ప్రతి కార్మిక గుండెల్లో చెరగనీ ముద్ర వేసుకున్నదని ఎన్నికలు త్వరితగతిన నిర్వహించి వారి ఓటమిని వారే కనులారా చూసుకోవడానికి సుక్క గుర్తు లాంటి కార్మిక ఆదరణ లేని సంఘాలు ఆరాట పడుతున్నాయని వారి స్వాపికను నిజం చేయాలంటే సింగరేణిలో ఎన్నికలు త్వరితగతిన నిర్వహించడానికి రాష్ట్ర నాయకత్వం కూడా ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగాఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా నాయకులు అబ్దుల్ రవుఫ్, వీర భద్రయ్య కాపా శివాజి పాల్గొన్నారు.



## నీరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇల్లు ఇవ్వాలి

**వాజేడు - విశాలభారతి :** మండలం లోని బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, ఇల్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ వాజేడు మండల కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మండల కేంద్రం లో జెజ్జరీ దామోదర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశం లో రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వాజేడు మండలం లో గడిచిన సంవత్సర కాలంలో అధికవర్షాలకు గోదావరి వరద ముంపులకు సర్వం కోల్పోయి నిరాశ్రాయులకు ప్రభుత్వం నుండి ప్రకటించిన పునరావాసం సహకారాలు అందలేదని, వెంటనే బాధిత కుటుంబాలకు అందజేయాలనీ అధికారులను కోరారు. రాబోయే వర్షాకాలం సీజన్ లో మరల ముంపు ప్రాంత ప్రజలకు ముంపు పొంచి ఉందని ముందస్తు పునరావాస చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాజేడు మండలంలో పేదలకు, గోదావరి వరద ముంపు గ్రామాల ప్రజలకు ముంపు ప్రమాదం లేని ప్రదేశాలలో ప్రభుత్వ భూములలో ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు కట్టి ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన విధంగా ఇంటి స్థలాలు వున్నా వారికీ రాష్ట్ర ప్రభుత్వం 5లక్షలు, కేంద్రం 10 లక్షల రూపాయలు నిరు పేదలకు ఇళ్ళు నిర్మాణాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో ఎర్రజెండాల ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములలో పేద ప్రజల చేత పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ, దబ్బకట్ల లక్ష్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు దావూద్, కొప్పుల రఘుపతి,రాజేష్, చిరంజీవి,చిన్న, రమాదేవి,మండల కమిటీ సభ్యులు దామోదర్, ప్రవీణ్,సంజీవ్,కృష్ణ బాబు, సౌమ్య పాల్గొన్నారు.

## కామ్రేడ్ కడకంటికి కడసారి వీడ్కోలు

**దేవరుప్పల - విశాలభారతి :** మండలం, పెద్దమదూరు గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) నాయకుడు కామ్రేడ్ కడకంటి నర్సయ్య శనివారం అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మృతదేహాన్నికి పూలమాల వేసి ఎర్రజెండా నుకప్పి ఘనంగా కడసారి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడుతూ నర్సయ్య గ్రామంలో అనేక సమస్యలపై పోరాటం చేశారని..వ్యక్తిగతంగా ఎన్ని సమస్యలకు గురి చేసిన ఎర్రజెండా విడవకుండా ఎర్రజెండా కప్పుకుని వెళ్లారని..నర్సయ్య కుటుంబానికి సిపిఐ(ఎం) పార్టీ



ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు పయ్యావుల బిక్షపతి,ఇంటి వెంకట్ రెడ్డి,గడ్డం యాదగిరి సానుభూతి పరులు పెద్దగోని వెంకన్న, బబ్బూరి సత్తయ్య,మానుపాటి సత్తయ్య,జోగు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యపోరాటాల ద్వారానే హక్కుల సాధన

**విశాలభారతి - భద్రాచలం :** జూన్ 17 ,18 తేదీలలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టిఎస్ యుఈఈయు) రాష్ట్ర శిక్షణ తరగతులు భద్రాచలం పట్టణంలో జరిగాయి. రెండవరోజుయూనియన్ రాష్ట్రఅధ్యక్షులు ఈశ్వరరావు మాట్లారు వర్కింగ్ ప్రెసిడెండ్ యన్ స్వామి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల హక్కుల కోసం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తయారుచేసిన నూతన విద్యుత్ చట్టాన్ని అమల్లోకి రాకుండా పోరాటాల ద్వారా తాత్కాలికంగా అడ్డుకోగలిగామని పేర్కొన్నారు. మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగంలోని విద్యుత్ సంస్థలన్నింటినీ అమ్మేస్తుందని విమర్శించారు. నూతన విద్యుత్ చట్టం వల్ల గృహ వినియోగదారులకు, ఎస్సీ, ఎస్టీ పేదలకు ,చిరు వ్యాపారస్తులకు, వృత్తిదారులకు చిన్న తరహా పరిశ్రమలకు ,వ్యవసాయ రంగానికి ప్రస్తుతం ఇస్తున్న రాయితీలు మొత్తం రద్దు చేయబడతాయని పేర్కొన్నారు. దేశ ఆర్థిక ప్రగతికి, పారిశ్రామిక ప్రగతికి ఇరుసు లాంటి విద్యుత్ రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం ద్వారా మొత్తం దేశ వ్యవస్థని విధ్వంసం చేయటానికి బిజెపి కుట్రలు చేస్తుందని సిఐటియు పేర్కొన్నది. ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచడం ద్వారా ప్రైవేటు వ్యక్తులకు జాతీయ సంపదను దోచి పెట్టాలనే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాలు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇఫి) ఆధ్వర్యంలో విద్యుత్తు రంగంలో పని చేస్తున్న ఉద్యోగ, కార్మిక సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు .ప్రజల మద్దతు తోటి కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న పోరాటం ప్రైవేటీకరణ విధానాలను నిలువరించడం కోసం దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక పోరాటాల వల్ల ఇటీవలనే విద్యుత్ ఉద్యోగులకు వేతన సవరణ చేసిందని ఏకపక్షంగా చేసిన ఈ వేతన ఒప్పందం వల్ల ఆర్టిజెన్లు, జూనియర్ లైన్ మెన్లు ,అన్ మాన్ వర్కర్లు, పీస్ రేట్ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని వారికి సరైన రీతిలో వేతనాలు పెరగలేదని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించలేదని పేర్కొన్నారు. జేఏసీలో ఉన్న అన్ని సంఘాల ఆమోదం లేకుండా ప్రభుత్వం, సీఎం డి ఏకపక్షంగా ఒప్పందాన్ని ప్రకటించడం కార్మిక చట్టాలకు వ్యతిరేకమని సిఐటియు పేర్కొన్నది. అందుకే ఏకపక్షంగా జరిగిన ఒప్పందం పై 1947 ఐడి ఆక్ట్ ప్రకారం (ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్) జాయింట్ లేబర్ కమిషనర్ ముందు ఫిర్యాదు చేయడం జరిగిందని సిఐటియు నేతలు పేర్కొన్నారు.



## మిషన్ భగీరథ పథకం దేశానికి ఆదర్శం

**పాల్వంచ - విశాలభారతి :** కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని పాల్వంచ మండలంలో గూడెం గ్రామంలో 145 ఏమ్ ఎల్ డి నీటి శుద్ధి కేంద్రం వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ మంచినీళ్ల పండుగ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో తాగునీటి సమస్యతో దశాబ్దాల పాటు ఇబ్బందులు పడ్డ ప్రజలకు స్వరాష్ట్రంలో మిషన్ భగీరథ తో సీఎం కేసీఆర్ శాశ్వత పరిష్కారం చూపించారని అన్నారు. పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీటిని అందిస్తున్నామన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అద్భుతాలు సృష్టించి అనుకున్న కాలేశ్వరం ప్రాజెక్టు ని సకాలంలో పూర్తి చేసి ప్రపంచంలోనే వాటర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో నెంబర్ వన్ స్థానంలో ఉంచిన ఘనత సీఎం కేసీఆర్ దే అని తెలిపారు. రైతుల కోసం రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు మిషన్ కాకతీయ ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష ని తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందాలనే సంకల్పంతో మిషన్ పథకాన్ని ఏర్పాటు చేసి విజయవంతంగా అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందాలని సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి ఇంటింటికి రక్షిత మంచినీరు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు , అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు , ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ , జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ , జిల్లా జడ్పీ వైస్ చైర్ పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు , జిల్లా ఫారెస్ట్ అధికారి రంజిత్ నాయక్ , జెడ్పీ సీఈవో విద్యాలత , పలు శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్ల గోస తీర్చిన ఘనుడు సీఎం కేసీఆర్

**నూతనకల్ - విశాలభారతి :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంటలో మిషన్ భగీరథ ప్లాంటులో ఏర్పాటుచేసిన మంచినీళ్ల పండుగ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ పండుగలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పాల్గొనీ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ సమాజంలోని సకల జనులకు సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు నేడు ప్రతి కంట్లో సంతోషాన్ని, ప్రతి ఇంట్లో ఆనందాన్ని నింపుతున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడక ముందు తాగునీరు లేక తల్లడిల్లింది. కానీ స్వరాష్ట్రంలో ఇంటింటికి మంచినీరు అందిస్తున్న రాష్ట్రంగా దేశంలోనే అగ్రస్థానంగా సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ దూసుకుపోతుందని, సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన స్కీమ్స్ దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. అలాంటిదే మిషన్ భగీరథ పథకం. ఇంటింటికి మంచినీళ్లు అందించాలన్న లక్ష్యంతో ప్రారంభించిన ఈ పథకం దేశం మొత్తాన్ని ఆకర్షించిందని, మిషన్ భగీరథ తో తరతరాలుగా నల్గొండ జిల్లాను పీడిస్తున్న ఫ్లోరైడ్ భూతం వదిలిపోయిందన్నారు గడపగడపకు నల్ల నీరు అందుతుందని తెలిపారు.60 ఏళ్ల తెలంగాణ సాగునీటి గోసను తీర్చిన నాయకుడిగా సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయారనీ తెలిపారు. నీళ్లు లేవని,చెరువులు



అలుగులు పారలేదని ఆడపిల్లలను ఇవ్వడానికి సంకటమైన గ్రామాలు నేడు జనమే జనంగా కళకళలాడుతున్నాయి. నాడు సమైక్య పాలనలో ఎండిన బోర్లు, బీడు భూములు ఎక్కిరించేవి. నేడు చెరువులు, కుంటలు, బోరు బావులు, కాలువలు, పుల్లుగా నీళ్లతో కళకళలాడుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక, ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, డీఎస్పీ నాగభూషణం, జిల్లా రైతు కోఆర్డినేటర్ రజాక్, శిల్పకుంట్ల గ్రామ సర్పంచ్ కొంపెల్లి రామ్ రెడ్డి పలు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ సప్లైదారుడు కొండలు సన్మానం

**గుర్రంపోడు - విశాలభారతి :** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గుర్రంపోడు మండలం పాశవారి గూడెం గ్రామంలో తెలంగాణ మంచినీళ్ల పండుగ సందర్భంగా వాటర్ సప్లై దారుడు కొండలు సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ పాశం అలివేలమ్మ.. అనంతరం సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి గతంలో ఉన్న నీళ్ల సమస్యల గురించి చెబుతూ ప్రస్తుతం ఇంటింటికి శాలువా మిషన్ భగీరద ద్వారా నల్లాలు ఇప్పించి నీటి కొరత లేకుండా లేకుండా చేసిన ఘనత మన ప్రభుత్వమేని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాశం అలివేలమ్మ పాశం పాశం వెంకట్ రెడ్డి పాశం యాదగిరి రెడ్డి కంచుజో లక్ష్మాచారి వార్డు సభ్యులు ఈదమ్మా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా బిఎస్పీ



**మహబూబాబాద్ - విశాలభారతి :** బాధిత కుటుంబాలకు అండగా బిఎస్పీ ఉంటుందని బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో బిఆరెస్ నాయకుల దాడికి గురై ఎంపిడిఓ కార్యాలయంలో తనకు న్యాయం చేయలంటు పెట్రోల్ పోసుకున్న వడ్లకొండ ఆదాం కుటుంబాన్ని బిఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ అభివృద్ధి పనులను, బిఆరెస్ నాయకుల అవినీతిని ప్రశ్నించి బిఆరెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉండటం జీర్ణించుకోలేని బిఆరెస్ నాయకులు ఆదాం ను టార్గెట్ చేసి గత కొంతకాలం నుండి తనకున్న చికెన్ షాప్ పై దాడికి పాల్పడి,తన ఇంటికి తాళం వేయించారు. తనపై భౌతిక దాడికి దిగిన సందర్బంలో పోలీస్ లను ఆశ్రయించిన పోలీస్ లు బాధితునికి న్యాయం చేయకుండా అధికార పక్షానికి అనుకూలంగా ఉండటమేంటని ప్రశ్నించారు. బిఆరెస్ నాయకుల, కార్యకర్తల అగడాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు గమనిస్తున్నారని అన్నారు.త్వరలోనే బాధితులు, బహుజనులు ఏకమై బిఆరెస్ ను గద్దె దించుతారని తెలిపారు. ఇప్పటికైన తక్షణమే అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ డోర్నకల్ అసెంబ్లీ నాయకులు జినక కృష్ణమూర్తి, బిఎస్పీ మండల అధ్యక్షులు డెంకెల నవీన్,నాయకులు గుగులోత్ అజయ్, ఉపేందర్ మరియు బాధితు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు రామరాజు సహాయం

**నల్గొండ - విశాలభారతి :** నల్గొండ నియోజకవర్గంలో వివిధ కారణాల రీత్యా చనిపోయిన కుటుంబాలకి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ భరోసా ఇస్తూ ఆర్థిక సహాయం అండగా నిలిచారు. ఆదివారం నల్గొండ మండలం ముషంపల్లి గ్రామానికి చెందిన మాజి జాజుల శివ కుమార్ గౌడ్ కి కుటుంబానికి పదివేల రూపాయలుముషంపల్లి గ్రామానికి చెందిన మారేపల్లి కొండయ్య కుటుంబానికి పదివేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమం లో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




# స్వరాష్ట్రంలో తాగునీటి కష్టాలకు చెల్లు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఇస్నాపూర్ లో ఘనంగా మంచినీళ్ల పండుగ
- నూతన పార్కు ప్రారంభించిన ఎమ్మెల్యే

**పటాన్ చెరు-విశాలభారతి** ఇంటింటికి మంచినీళ్లు అందించిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన మంచి నీళ్ల పండుగ కార్యక్రమాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర కాలనీ, మల్లికార్జున కాలనీ, కావ్య కాలనీలలో ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీటి నల్ల కనెక్షన్లను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు.

ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో మిషన్ భగీరథ పథకం 100 శాతం విజయం సాధించిందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలతో పాటు నూతన కాలనీలకు సైతం మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఏర్పడే నాటికి పటాన్చెరు నియోజకవర్గంలో 10 వేల నల్ల కనెక్షన్లు ఉంటే నేడు 40 వేల కనెక్షన్లు అందించడం జరిగిందని తెలిపారు. కేవలం 9 సంవత్సరాల కాలంలో 30 వేల కనెక్షన్లు ప్రజలకు అందించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అనంతరం నూతన పార్కును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బాలమణి శ్రీశైలం, ఉప సర్పంచ్ శోభ కృష్ణారెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, గ్రామీణ నీటిపారుదల విభాగం డిఈ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజు, గ్రామ ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



# మీ ఆశీస్సులు, అభిమానమే కొండంత బలం


**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు-విశాలభారతి** ప్రజల ఆశీస్సులు, అభిమానమే తనకు కొండంత బలమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధ్య ముదిరాజ్ అన్నారు. అమీన్ పూర్ మండలం పటేల్ గూడలోని పలు కాలనీలలో ఎన్ఎంఆర్ యువసేన అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ పరిచయ కార్యక్రమానికి నీలం మధు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాల్లో అభిమాన నేతకు శాలువాలను కప్పి ఆత్మీయత చాటుకున్నారు. నీలం మధు మాట్లాడుతూ సేవ చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఎన్ఎంఆర్ యువసేన దినదన బలోపేతం అవుతోందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గమే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఎన్ఎంఆర్ యువసేన విస్తరిస్తున్నదని తెలిపారు. తన పట్ల ప్రజలు చూపుతున్న ప్రేమ, ఆప్యాయత మరవలేనిదన్నారు. యువకుల భాగస్వామ్యంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రాము, శ్రీనివాస్ రావు, కోటేశ్వర రావు, శశి, శరత్, ప్రకాష్, మల్లికార్జున్, నాగేంద్ర, తరుణ్, రవీంద్ర, రమణ, సంతోష్, చందు, రమేష్, రాజేంద్ర, రవీంద్ర, కాలనీ వాసులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## జేఈఈ పరీక్షలలో ఐటీసీ కార్మికుడు కుమారుడికి 1937 వ ర్యాంకు



**బూర్గంపాడు - విశాలభారతి** :ఇటీవల దేశంలో ప్రతిష్టాత్మకమైన ఐఐటీల ప్రవేశాల కోసం జూన్ 4 న నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ 2023, పరీక్షా ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక ఐటీసీ కర్మాగారంలో పేపర్ మెషీన్7 లో ఎలక్ట్రికల్ టెక్నిషియన్ గా పని చేస్తున్న దాసరి సత్తిబాబు, పద్మావతి దంపతుల కుమారుడు దాసరి విజయ్ రామ్ 1937వ ర్యాంకు సాధించాడు. విజయ్ మొదటి నుంచి ఐటీసీ పబ్లిక్ స్కూల్లో ఎనిమిదోవ తరగతి వరకు చదువుకున్నాడు. తర్వాత ఆంధ్రాలో పశ్చిమగోదావరి జిల్లా శశివేలి వెన్నులో తొమ్మిదోవ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువులు చదివాడు. ఆదివారం నాడు విడుదలైన ఐఐటీ ప్రవేశాల జేఈఈ అడ్వాన్స్డ ఫలితాలలో 1937వ ర్యాంకు సాధించాడు. ర్యాంకు సాధించడం పట్ల తోటి కార్మికులతో పాటు,అధికారులు వివిధ కార్మిక సంఘాల నాయుకులు అభినందించారు. ముందు ముందు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సంపాదించి పదిమందికి సహాయం చేసేలా ఎదగాలని కొనియాడారు.

# రక్త దానం ప్రాణదానంతో సమానం

**- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు-విశాలభారతి** రక్తదానం ప్రాణదానంతో సమానమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సెంథన్ గ్రీన్ పార్క్ కాలనీలో భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నీలం మధు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి వెలిగించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తం ఎంతో ఉపయోగపడుతుందని, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి రక్తదాన శిబిరాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని నీలం మధు ముదిరాజ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి. రాధాకృష్ణ, బసవరాజు శ్రీనివాస్, రామ సుధాకర్ శర్మ, ప్రశాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సర్వేశ్వర్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి కష్టాలు తీర్చిన మహనీయుడు సిఎం కేసీఆర్

**పటాన్ చెరు- విశాలభారతి** : ప్రజల నీటి కష్టాలను తీర్చిన గొప్ప మహనీయుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలోని వడ్డెరకాలనీలో మంచినీటి పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేసి గ్రామ గ్రామాన నీరు అందిస్తున్నరని చెప్పారు. తెలంగాణకు జాతీయస్థాయిలో 2023వ సంవత్సరానికి నేషనల్ వాటర్ అవార్డు వచ్చిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో బీపిఎల్ కింద ఉన్న కుటుంబాలకు ఒక్క రూపాయికే నల్ల నీటి కనెక్షన్ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు, ఇంటి ఇంటికి మంచినీళ్లు అందిస్తున్న అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని నీలం మధు పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, ఉప



సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు దుర్గయ్య, కృష్ణ, వెంకటేశ్, భూజంగం, మురళీ, వెంకటేశ్, రాజ్ కుమార్, ఆంజనేయులు, మాజీ నీటిసంఘం అధ్యక్షులు సీహెచ్ వెంకటేష్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తుల్లో ఎరుకల కులస్తులు లేరా.

**ముషీరాబాద్ - విశాలభారతి :** రాష్ట్రంలో కులవృత్తుల జాబితాలో ఎరుకల కులస్తులు కనబడడం లేదా అని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘ్ అధ్యక్ష కార్యదర్శులు కుబాసారం కృష్ణ, కూరాకుల కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కుల వృత్తులకు ఇస్తున్న లక్ష రూపాయల స్కీమును ఎరుకల కులస్తులకు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ దళిత బందు మాదిరిగానే గిరిజన బందు పథకం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. విద్యా ఉద్యోగ ఆర్థికంగా అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉన్న ఎరుకల కులస్తులకు 10 లక్షల బందు పథకం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పించి, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# మిషన్ భగీరథతో ఇంటింటికీ స్వచ్ఛ జలాలు

**పటాన్ చెరు-విశాలభారతి** మనిషి బ్రతికేందుకు అత్యంత అవసరమైన రక్షిత మంచినీటిని అందించేందుకు మిషన్ భగీరథ అనే మహత్తరమైన పథకాన్ని ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అపర భగీరథుడు అయ్యాడని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో బిందెడు మంచినీటి కోసం కిలోమీటర్లు నడిచి వెళ్లే పరిస్థితుల నుండి పొయ్యి కాడికే మంచినీళ్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 17వ రోజు రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి మంచినీళ్ల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో నాటి పాలకుల నిర్లక్ష్యం మూలంగా బిందెడు నీటి కోసం చెలిమల్లో, వాగుల్లో, వంకల్లో దొరుకుతాయన్న ఆశతో కిలోమీటర్ల దూరం నడిచే దుర్భర పరిస్థితిలు ఉండేవని అన్నారు. మంచినీరు లభించని గ్రామాలకు ఆడపిల్లను సైతం ఇచ్చే పరిస్థితులు ఉండేవి కాదన్నారు. అలాంటి పరిస్థితుల నుండి ప్రతి ఇంటికి ప్రతిరోజు రక్షిత మంచినీరు అందిస్తూ తెలంగాణ ప్రజల పాలిట ముఖ్యమంత్రి కేసీఆర్ భగీరధుడిగా పేరు పొందారని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా 43,791 కోట్ల రూపాయల బడ్జెట్ తో ఒక లక్ష 30 వేల కిలోమీటర్ల పైపులైన్ సామర్థ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ మహత్తర పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నియోజకవర్గంలో నిర్మిస్తున్న తొమ్మిది భారీ రిజర్వాయర్ల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పిల్లలతోపాటు పాఠశాలలు, అంగన్వాడీలు, కళాశాలలకు సైతం రక్షిత మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మంచినీటి పైపులైన్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మిషన్ భగీరథతో తెలంగాణలోని ప్రజలందరికీ సురక్షిత తాగునీటిని సరఫరా అందిస్తున్నారని కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ ప్రశంసించిందని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్ పూర్ ఎంపీపీ దేవానంద్, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, జలమండలి రెవెన్యూ డైరెక్టర్ ప్రవీణ్, జనరల్ మేనేజర్ నారాయణ, డిప్యూటీ జనరల్ మేనేజర్లు చంద్రశేఖర్ రెడ్డి, శివకృష్ణ, శివ, టిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్, ఉద్యోగులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యాసంస్థలను పరిరక్షించాలె..

**ఓయూ - విశాలభారతి :** ప్రభుత్వ విద్యాసంస్థలను పరిరక్షించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలని ఏఐఎస్బి జాతీయ ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాజు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్బి) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 73వ వార్షికోత్సవ పోస్టర్ను జాతీయ ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాజు గౌడ్, రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు హకీమ్ నవీద్, గవ్వ వంశీధర్ రెడ్డి హాజరై ఆవిష్కరించి మాట్లాడారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి విద్యారంగ సమస్యలు పట్టకుండా విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలో చదువులపై జీ.ఎస్.టీలు, రాష్ట్రంలో ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజులు దోపిడీకి అడ్డుచెప్పకపోగా ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రత్యేక్షంగా తీసుకొచ్చి పరోక్షంగా విద్యతో వ్యాపారం చేయడం సిగ్గుచేటన్నారు.నేటి పాలకులు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానలపై సమరశీల పోరాటాలు చేయాలని కోరారు. దేశ అభివృద్ధిని నిర్దేశించే విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించి, కార్పొరేట్ కబంధహస్తాల్లో విద్యారంగాన్ని మమేకం చేశారని విమర్శించారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యనుపూర్తిగా దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పరంగి రాము,రాహుల్ జవారే, మహేష్ రెడ్డి,హరికృష్ణ,పుల్లని వేణు, అల్లి సాగర్,రవీందర్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అభాగ్యులకు ఆర్థిక సహాయం

**పాలకుర్తి - విశాలభారతి :** పాలకుర్తి మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నాల అభిసారిక అనారోగ్యంతో బాధపడుతూ గత కొద్ది రోజులుగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా కుటుంబ సభ్యుల రోదన బాధను చూసి చలించిపోయి తక్షణమే 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పిస్తూ నేనున్నా అంటున్న మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా. రవీందర్ఈ కార్యక్రమంలో చెన్నూర్ ప్రధానోపాధ్యాయులు పోతుగంటి.నర్సయ్య, బి.ఆర్.ఎస్ యువజన మండల నాయకులు గజ్జి.సంతోష్ కుమార్,గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చిలువేరు.గణేష్,సిద్దార్థ విద్యానిలయం వ్యాయామా ఉపాధ్యాయులు గుగ్గిళ్ల.దేవేందర్, పాల్గొన్నారు

## పివైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.



**మహబూబాబాద్ - విశాలభారతి** ప్రగశీల యువజన సంఘంపి.వై.ఎల్ రాష్ట్ర మహాసభలు జూలై 4,5 న ఇల్లెందు పట్టణ కేంద్రంలో అమరుడు పగడాల వెంకన్న నగర్ లో నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్ బయ్యారం మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్, సురేష్ యువతకు పిలుపునివ్వడం జరిగింది. ఆదివారం బయ్యారం మండలం పెత్తాలగడ్డలో గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్ మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఎలాంటి ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం ఫలితంగా అనేకమంది వయసు పైబడుతూ నిరుద్యోగులుగా మిగిలిపోతున్న పరిస్థితి ఉందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ హామీని మరిచిపోయి యువకులకు తీవ్రవని అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు 3,000 పెన్షన్ ఇస్తానని నేటికీ అమలు చేయనటువంటి పరిస్థితి రాష్ట్రంలో కొనసాగుతుందని వారు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాయమాటలతో యువకులను మోసపుచ్చుతూ తన యొక్క అధికారాన్ని కొనసాగిస్తుందని అదే పద్ధతిలో ఈసారి కూడా యువతరాన్ని మోసగించడానికి కేసీఆర్ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తుందని వారు అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుని యువతరం అర్థం చేసుకొని తమ హక్కుల కోసం యువకులు కొట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని భగత్ సింగ్ అల్లూరి ఆజాద్ పగడాల వెంకన్న తుడుం రామయ్య లాంటి అనేకమంది వీరుల రక్త తర్పణతో ఏర్పడినటువంటి ప్రగతిశీల యువజన సంఘం యొక్క ఆశయాలను ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం నేటి యువతపై ఎంతైనా ఉందని అప్పుడు మాత్రమే మన యొక్క సమస్యలు పరిష్కారం అవుతాయని అప్పటివరకు ఏ పాలకులు అధికారంలో కొనసాగిన నిరుద్యోగ సమస్య పరిష్కరింప పడదని వారు తెలియజేశారు.

## అడిక్ మెట్ డివిజన్లో మంచి నీళ్ళ పండుగ.

**ముషీరాబాద్ - విశాలభారతి :** తెలంగాణ దశాబ్ది ఉత్సాహాల్లో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్మెట్ డివిజన్లో లలిత నగర్ కమ్యూనిటీ హాల్లో మంచినీళ్ల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో నీళ్ళు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారు కానీ కేసిఆర్ పాలన ఆ బాధలు అన్నీ పోయాయని తెలిపారు. గ్రేట్ హైదరాబాద్ జిల్లా మండల్ అధికారులతో పాటు, స్థానిక బస్తీవాసులు మరియు బీఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముఠా జైసింహ, డివిజన్ కార్పొరేటర్ సునీత ప్రకాష్ గౌడ్, రాంనగర్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నేత శ్రీనివాస్, టిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ శ్రీనివాస్ రెడ్డి మరియు సహకార దర్శి ఎం శ్రీనివాస్, ముఠా నరేష్, పోతుల శ్రీకాంత్, రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలపై కారంతో దాడి చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**మోతె - విశాలభారతి :** అర్హత లేని వారికి ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఎలా ఉంటారని వారిని వెంటనే ఖాళీ చేయించాలని కోరుతూ పేదలు మండల మోతె పరిధిలోని అప్పన్న గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర నిరసన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేస్తున్న నిరసనకారులపై రావి పహాడ్ ఎంపీటీసీ సంద్ర పద్మ భర్త మధు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన చేస్తున్న పేదలపై కారం కళ్ళలోకి పోసి పేదలపై పిడుగులు గుద్దారు. మహిళలు, వృద్ధులు అని చూడకుండా విపరీతంగా కొట్టారు. ఇంతలో పోలీసులు చేరుకొని ఆందోళన కారులను శాంతింపజేశారు. అనంతరం పేదలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో టెంటు వేసుకొని వంట వార్పు చేసుకుని నిరసన వ్యక్తం చేశారు వీరికి సిపిఎం పార్టీ మండల నాయకులు వెలుగు మధు చేగువేరా, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమ గాని జానకి రాములు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శి వీరమల్ల వెంకట్, సిపిఎం నాయకులు శీలం సతీష్, సాయి కృష్ణ ,రాములు, సంద్ర మధు, పొడపంగి దుర్గమ్మ, రమేష్ ,అలివేల, కల్లేపల్లి సుగుణమ్మ, గోపి, రమణ,




సంద్ర రజిత, పెరుమాండ్ల ఎల్లయ్య ,నాగమణి పాల్గొన్నారు.

**పేదలపైదాడిచేసినవారిపైకేసునమోదు చేయాలి.**

**- సిపిఎంజిల్లాకార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**

అర్హత లేని వారు నివాసం ఉంటున్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఖాళీ చేయాలని గత కొంతకాలంగా వివిధ రూపాల్లో ఆందోళన, పోరాటాలతో పాటు అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ అధికారులు, పోలీసులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరించడం మూలంగా గత్యంతరం లేక పేదలు డబల్ బెడ్ రూమ్ దగ్గర నిరసన వ్యక్తం చేశారని, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై కారం చల్లి మహిళలపై, వృద్ధులపై దాడి చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు ఏ చిన్న కార్యక్రమం చేసిన తప్పుడు పద్ధతుల్లో కారణాలు వెతికి కేసులు నమోదు చేస్తున్న పోలీసులు గత 20 రోజులుగా అక్రమంగా డబల్ బెడ్ రూమ్ ఇంట్లో నివాసం ఉంటున్న వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. పోలీసులు అధికార పార్టీకి అండగా ఉంటూ పేదలపై సిపిఎం పార్టీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టేందుకు ప్రయత్నించడం తగదన్నారు. తక్షణమే ఈ విషయంలో పోలీసులు జోక్యం చేసుకొని పేదలపై దాడులు పాల్పడిన అధికార పార్టీ నాయకుల పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
సోమవారం,
19 జూన్ 2023,
హైదరాబాద్
CINEMA



## సత్యభామగా కాజల్ అగర్వాల్..
# స్టైలిష్ ఎంట్రీ అదిరింది

టాలీవుడ్ కలువ కళ్ల సుందరి కాజల్ అగర్వాల్ కొత్త సినిమా అప్‌డేట్‌తో అభిమానులకు ముందుకొచ్చింది. ముందుగా ప్రకటించిన ప్రకారం మేకర్స్ Kajal60 టైటిల్ గ్లింప్స్ వీడియోను లాంచ్ చేశారు. ఈ చిత్రానికి సత్యభామ టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. పవర్ ఫుల్ టైటిల్‌కు ఏ మాత్రం తగ్గకుండా సెల్‌లోకి స్టైలిష్ ఎంట్రీ ఇచ్చిన కాజల్..నిందితుల నుంచి నిజాన్ని రాబట్టేందుకు తన పంచ్ పవర్ ఏంటో చూపిస్తోంది. ఫీ మేల్ ఓరియెంటెడ్ కథాంశంతో సినిమా ఉండబోతుందని గ్లింప్స్ తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. భయంతో పరిచయం లేని పోలీసాఫీసర్ సత్యభామ ప్రపంచంలోకి Aurum Arts మిమ్మల్ని గర్వంగా ఆహ్వానిస్తోంది.. అంటూ లాంచ్ చేసిన వీడియో ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని శశి కిరణ్ టిక్కా నిర్మిస్తుండగా.. అఖిల్ డేగల డైరెక్ట్ చేస్తున్నాడు. కాజల్ అగర్వాల్ మరోవైపు శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. దీంతోపాటు హిందీలో ఉమ చిత్రంలో నటిస్తోంది. తమిళంలో రెండు సినిమాకు కూడా సైన్ చేసింది కాజల్. నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబోలో ఎన్‌బీకే 108 (NBK 108)గా వస్తున్న భగవంత్ కేసరి చిత్రంలోనూ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది కాజల్.

# సుమంత్ కొత్త సినిమా షురూ అయ్యేది ఎక్కడో తెలుసా..?

ప్రేమకథ, యువకుడు, సత్యం సినిమాలతో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ సుమంత్. ఈ టాలెంటెడ్ యాక్టర్ చివరగా మళ్లీ మొదలైంది (Malli Modalaindi) సినిమాలో లీడ్ రోల్‌లో నటించాడు. ఆ తర్వాత సీతారామం, సార్ చిత్రాల్లో కీలక పాత్రల్లో మెరిశాడు. ప్రస్తుతం అనగనగా ఓ రౌడీ, వారాహి చిత్రాలతో బిజీగా ఉన్న సుమంత్ కొత్త సినిమా అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. ఇంకా టైటిల్ ఖరారు కానీ సుమంత్ కొత్త చిత్రం జూన్ 19 నుంచి షురూ కానుంది. ప్రఖ్యాత పుణ్యక్షేత్రం కాశీలో ఈ సినిమా చిత్రీకరణ మొదలుకానున్నట్టు మేకర్స్ తెలియజేశారు. టెంపుల్ బ్యాక్ డ్రాప్‌లో ఉన్న లుక్‌తో ఈ అప్‌డేట్ అందించారు మేకర్స్. ఈ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీలో మీనాక్షి గోస్వామి, వెన్నెల కిశోర్ ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు. రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. త్వరలోనే మరిన్ని వివరాలపై స్పష్టత ఇవ్వనుంది సుమంత్ టీం.







# కొరియోగ్రాఫర్ రాకేశ్ మాస్టర్ కన్నుమూత

ప్రముఖ కొరియోగ్రాఫర్ రాకేశ్ మాస్టర్ కన్నుమూశారు. రాకేశ్ మాస్టర్ వారం రోజుల క్రితం వైజాగ్ ఔట్ డోర్ షూటింగ్ నుండి హైదరాబాద్‌కు తిరిగి రాగా.. అప్పటి నుండి అనారోగ్యంతో స్థానిక హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటున్నట్టు సమాచారం. అయితే ఇవాళ ఉదయం ఇంట్లో రక్త విరోచనాలు చేసుకున్న రాకేశ్ మాస్టర్‌ను కుటుంబసభ్యులు వెంటనే గాంధీ హాస్పిటల్ కు తరలించారు. డాక్టర్లు చికిత్స కొనసాగిస్తుండగా.. రాకేశ్ మాస్టర్ తుదిశ్వాస విడిచారు. డ్యాన్సర్‌గా తన కెరీర్‌ను మొదలుపెట్టిన రాకేశ్ మాస్టర్.. సుమారు 1500 సినిమాలకు పనిచేశారు. రాకేశ్ మాస్టర్ వివాదాస్పద వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో ఏదో ఒక వీడియోతో హాట్ టాపిక్‌గా నిలుస్తుండేవాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రాకేశ్ మాస్టర్ మృతి పట్ల సినీ పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఫాలోవర్లు, అభిమానులు దేవుడిని ప్రార్థిస్తున్నారు. రాకేశ్ మాస్టర్ సోషల్ మీడియాలో చాలా చురుకుగా ఉంటూ.. సహచర డ్యాన్స్ మాస్టర్ల మీద తనదైన సెటైరికల్, కాంట్రవర్సియల్ కామెంట్స్‌తో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుండేవాడు.




## అది టాప్ సీక్రెట్.. రిషబ్ పంత్‌తో ప్రేమాయణంపై
# ఊర్వశి రౌతెలా రియాక్షన్

చిన్నప్పుడు థియేటర్‌లో 'ఖుషీ' సినిమా చూస్తున్నప్పుడు గెంతులేస్తూ.. చప్పట్లు కొట్టిన అమ్మాయి.. ఇప్పుడు అదే సినిమా హీరో పవన్ కల్యాణ్‌తో తెర పంచుకుంటున్నది. ఆ నటి పేరు ఊర్వశి రౌతేలా. చేసిన సినిమాలు తక్కువే అయినా.. అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ హెూదా దక్కించుకుంది. సాయిధరమ్ తేజ్, పవన్ కల్యాణ్ కలిసి నటిస్తున్న 'బ్రో' సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం ఏరికోరి మరీ అందాల భామ ఊర్వశిని సెలెక్ట్ చేశారు డైరెక్టర్ సముద్రఖని. ఈ బాలీవుడ్ భామ కార్వాన్ ముచ్చట్లు..

పుట్టి పెరిగింది హరిద్వార్‌లో.సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో టెన్త్ వరకు చదివాను. ఢిల్లీ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ చేశాను. ఇంజినీరింగ్ నా కల. ఐఐటీ ఎంట్రెన్స్‌కు ప్రిపేరయ్యాను. సరిగ్గా అప్పుడే ఫ్యాషన్ షో ఉండటంతో ఎగ్జామ్స్ రాయలేకపోయాను. న్యూయార్క్ ఫిలిం అకాడమీలో యాక్టింగ్ కోర్సు చేశాను. భరతనాట్యం, కథక్, బాలే, హిప్‌హాప్ వంటి అన్నిరకాల డ్యాన్స్‌లూ నేర్చుకున్నా. అందుకే.. మనం స్టెప్పేస్తే ఫ్యాన్స్ ఈల వేస్తారు. సింగ్‌సాబ్ ద గ్రేట్' సినిమాతో బాలీవుడ్‌కు పరిచయమయ్యాను. ఆ మూవీ సూపర్‌హిట్ కావడంతో అదృష్టం కలిసొచ్చింది. వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. చిన్నప్పటి నుంచీ డ్యాన్స్ అంటే ఇష్టం. అదే అవకాశంగా మారి సినిమాల్లో ఛాన్స్ తెచ్చింది. టాలీవుడ్‌లో డ్యాన్స్ అంటే.. చిరంజీవి గారి తర్వాతే ఎవరైనా. 'వాల్తేరు వీరయ్య'లో ఆయన పక్కన డ్యాన్స్ చేయడం సవాలుగా అనిపించింది.

నాకు జువెలరీ, యాక్సెసరీస్ అంటే ఇష్టం. మొన్న కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో నేను ధరించిన మొసలి నెక్లెస్ గురించి చాలామంది మాట్లాడుకున్నారు. మనం ఏదైనా చేస్తే అందరికీ తెలిసేలా చేయాల్సిందే.

సినిమా కెరీర్ కంటే ముందే నాకు గ్లామర్ ప్రపంచం అలవాటైంది. పదిహేనేండ్లకే ఫ్యాషన్ ఇండస్ట్రీలో అడుగుపెట్టాను. విల్స్ లైఫ్ స్టైల్- ఇండియా ఫ్యాషన్ వీక్ టైటిల్ గెలుచుకున్నా. 2009లోనే మిస్ టీన్ ఇండియా టైటిల్ సొంతం చేసుకున్నా. 2015లో మిస్ దివా యూనివర్స్ అవార్డు వచ్చింది. అదే ఏడాది మిస్ యూనివర్స్ పోటీల్లో కూడా పాల్గొన్నా. ఒకవేళ సినిమాల్లోకి, ఫ్యాషన్ రంగంలోకి రాకపోయి ఉంటే.. కచ్చితంగా ఏరోనాటికల్ ఇంజినీర్ లేదంటే ఐఏఎస్ ఆఫీసర్ అయ్యేదాన్ని. చాలామంది నేను ఇండియన్ క్రికెటర్ రిషభ్ పంత్‌ని వన్‌సైడ్ లవ్ చేస్తున్నానని అనుకుంటున్నారు. సోషల్ మీడియాలో వార్తలకైతే లెక్కేలేదు. అయితే.. నా మనసులోని గ్రీకువీరుడు ఎవరో ఇప్పుడే చెప్పను. మన దగ్గర ఉన్నదాంట్లో ఎంతోకొంత ఎదుటివారితో పంచుకోవాలనే సూత్రాన్ని నేను అనుసరిస్తాను. ఊర్వశి రౌతేలా ఫౌండేషన్ పేరుతో పేదవాళ్లకు సాయం చేస్తున్నా. వైద్యం, చదువు అందిస్తున్నా.



# రిలీజ్‌లో ఎలాంటి మార్పు లేదు.. స్పై మూవీ బిగ్ అప్‌డేట్

ఈ మధ్య కథల ఎంపిక విషయంలో నిఖిల్‌ను కొట్టేవారు లేరు అన్నట్లు వ్యవహారం సాగుతుంది. సినిమా సినిమాకు వేరియేషన్ చూపిస్తూ.. ప్రేక్షకులను సరికొత్త కథలతో మెస్మరైజ్ చేస్తున్నాడు. ఒకే జానర్‌కు కట్టుబడి ఉండకుండా పలు జానర్‌లను టచ్ చేస్తూ హిట్ల మీద హిట్లు కొడుతున్నాడు. ఇక కార్తికేయతో ఏకండా పాన్ ఇండియా లెవల్లో సక్సెస్ అయ్యాడు. ప్రస్తుతం ఆయన మార్కెట్ కూడా భారీ స్థాయిలోనే ఉంది. ఓటీటీ సంస్థలు సైతం పోటీ పడి మరీ నిఖిల్ సినిమాలను కొనుక్కుంటున్నాయి. ఇక ప్రస్తుతం నిఖిల్ చేతిలో మూడు సినిమాలున్నాయి. అందులో స్పై ఒకటి.

సినిమాటోగ్రాఫర్‌గా ఎన్నో సినిమాలకు పనిచేసిన గ్యారీ బీహెచ్ ఈ సినిమాతో దర్శకుడి అవతారం ఎత్తాడు. 1945లో ప్లయిన్ క్రాష్ లో అంతర్ధానమైన సుభాష్ చంద్ర బోస్ మిస్టరీ మరణం చుట్టూ గ్యారీ ఈ స్పై కథను రాసుకున్నట్లు టీజర్‌తో స్పష్టమైంది. నిజానికి ఇలాంటి మిస్టరీ స్టోరీలకు ఇప్పుడు తెగ క్రేజ్ ఉంది. తవ్వకాల్లో బయట పడే నిధుల గురించి ఏ మేర ఆసక్తి ఉందో.. ఇలా మరుగున పడిపోయిన, జనాలకు తెలియని కథలను సినిమా రూపంలో తెరకెక్కించి ఆదే ఆసక్తి చూపిస్తున్నారు. పైగా ఇలా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటే సినిమా రేంజే పెరిగిపోతుంది.

ఇలాంటి కథలను కాస్త ఎంగేజింగ్‌గా, ప్రేక్షకులను లాజిక్‌లతో కట్టిపడేస్తే చాలు నిర్మాతలకు కాసుల వర్షం కురవడం ఖాయం. ఇప్పటికే రిలీజైన టీజర్



సినిమాపై మంచి హైపే తీసుకొచ్చింది. ఇక ఇదిలా ఉంటే గతంలోనే ఈ సినిమాను జూన్ 29న దింపుతున్నట్లు ఓ పోస్టర్‌ను ప్రకటించారు. అయితే ఆదిపురుష్ ట్రైలర్, పాటలకు వచ్చిన రెస్పాన్స్ చూసి సైలెంట్ అయిపోయారు. ఆదిపురుష్ సినిమాకు బ్లాక్ బస్టర్ టాక్ వస్తే ఆ ఎఫెక్ట్ రెండు మూడు వారలు ఖచ్చితంగా ఉంటుంది. దాంతో స్పై సినిమాను రిలీజ్ చేయాలా? వద్దా? అనే సందిగ్ధంలో చిత్రబృందం పడింది. అయితే ఆదిపురుష్‌కు మిక్స్ టాక్ రావడంతో స్పై సినిమా ప్రొడ్యూసర్ జూన్ 29న ఎట్టి పరిస్థితుల్లో సినిమాను దింపుతున్నట్లు ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశాడు. అయితే ఈ సినిమా రిలీజ్‌కు రెండు వారాలు కూడా లేదు. ఇప్పటికిప్పుడు సినిమాపై హైప్ రావాలంటే తీరిక లేకుండా ప్రమోషన్‌లు గ్రటా చేయాలి. పైగా పాన్ ఇండియా లెవల్లో అంటే నార్త్‌లోనూ కాస్త గట్టిగానే ప్రమోషన్‌లు జరపాలి. లేకుంటే మొదటికే మోసం వస్తుంది. ఇక ఈ సినిమా రిలీజ్ విషయంలో నిఖిల్ అసంతృప్తిగా ఉన్నాడా అని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే నిఖిల్ ఈ సినిమాకు సంబంధించిన ఎలాంటి అప్‌డేట్‌లను సోషల్ మీడియాలో షేర్ చేసుకోలేదు. మొన్నామధ్యన వచ్చిన లిరికల్ సాంగ్‌ను, ఆదివారం వచ్చిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను రెంటింటిని సోషల్ మీడియాలో వెల్లడించలేదు.

దాంతో నిఖిల్ ఈ సినిమా విషయంలో అసంతృప్తిగానే ఉన్నట్లు తెలుస్తుంది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాను ఈడి ఎంటర్టైనమెంట్స్ పతాకంపై రాజశేఖర్ రెడ్డి, చరణ్ తేజ్ ఉప్పలపాటిలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిఖిల్‌కు జోడీగా సాన్య థాకూర్, ఐశ్వర్య మీనన్‌లు నటిస్తున్నారు. ఐశ్వర్య రాజేష్ కీలకపాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు శ్రీచరణ్ పాకాల, విశాల్ చంద్రశేఖర్ సంగీతం స్వరపరిచారు. కాగా మరో మూడు రోజుల్లో ఈ సినిమా ట్రైలర్ విడుదల కాబోతుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.